ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి : డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వైసీపీ శ్రేణులు ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని ఈరోజు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి లాంచనంగా ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, దివంగత మహానేత వైయస్ రాజశేఖర రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలో జరగనున్న ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలన్నారు. గత ఎన్నికల మాదిరిగానే ఈసారి కూడా జోనల్ వ్యవస్థతో ఎన్నికల సమరానికి సన్నద్ధమవుతున్నట్లు వెల్లడించారు. ఎన్నికలకు సమాయత్తమవుతున్న వేళ పార్టీ కార్యాలయం ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో ప్రజా పాలన సాగిందన్నారు. అవినీతి లంచగొండితనం లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయి వరకు చేరే విధంగా నూతన విధానానికి నాంది ప్రస్థానం చేశారన్నారు. ప్రజలకు అవసరమైన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించామన్నారు. అందుకే ఓట్లు అడిగే హక్కు తమకే ఉందని అన్నారు. ప్రజలను మభ్యపెట్టి, లేనిపోని ఆరోపణలు చేస్తున్న ప్రతిపక్ష తీరును ప్రతి ఒక్కరూ ఖండించాలని అన్నారు. మారుమూల ప్రాంతాలలో సైతం అవసరమైన వారికి నీటి వసతిని కల్పించామని గుర్తు చేశారు. ప్రజలు ఏ అవసరమడిగినా ఈ ఐదేళ్లపాటు తీర్చగలిగామని అన్నారు. కరోనా వంటి కష్టకాలంలో వైసిపి శ్రేణులు ప్రజలకు అండగా నిలిచారని గుర్తు చేశారు. కల్లబొల్లి మాటలు చెబుతున్న చంద్రబాబు నాయుడు మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. ప్రజా మన్నలను పొందిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని బలపరిచి వైసిపి గెలిపే లక్ష్యంగా కృషి చేయాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, లయ యాదవ్, వైసీపీ నగర అధ్యక్షుడు ఆశపు వేణు, ఫ్లోర్ లీడర్ ఎస్ వివి రాజేష్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, జోనల్ ఇన్చార్జిలు కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రంపేటలో బాబు షూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ

విశాలాంధ్ర - కొమరాడ : చంద్రంపేటలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం మండలంలో విక్రం పురం పంచాయతీ చంద్రంపేట గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ సూపర్ సిక్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విక్రం పురం ఎంపీటీసీ అరకు పార్లమెంట్ రైతు అధ్యక్షులు దేవకోటి వెంకట నాయుడు మాట్లాడుతూ రానున్న రెండు నెలల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాబోతుందని వచ్చిన వెంటనే తెలివితే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్లు 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు అమ్మకి వందనం కార్యక్రమం ద్వారా ఇంట్లో బడికి వెళ్లే పిల్లలు ఉంటే వాళ్లకి 15000 రూపాయలు ఇస్తామని బీసీలకు పెద్దపీట వేస్తామని రైతులకు 20 వేల రూపాయలు ఆర్థికంగా అందిస్తామని ఏడాదికి యువతకు ఐదు లక్షల ఉద్యోగాలు ఇస్తామని రాష్ట్రంలో ఉన్న బీసీ లందరికీ అన్ని విధాలుగా ఆదుకుంటామని సూపర్ సిక్స్ లో హామీ ఇచ్చారు వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రం అన్ని విధాలుగా నష్టపోయిందని అతి త్వరలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ హామీలన్నీ నెరవేరుస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పొట్లూరు వెంకట నాయుడు గొట్టపు తిన్నాదా పల్లి రామారావు బూత్ కన్వీనర్ శశిభూషణరావు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : స్థానిక జగన్నాధపురం ప్రాంతానికి చెందిన పిళ్ళా వీధిలో నూతనంగా నిర్మించతలపెట్టిన సీసీ రోడ్డు నిర్మాణం పను లను స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు శనివారం శంఖుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ ఎలిమెంటరీ స్కూలు ఎదురుగా గల భేరి వీధి -1 లో ఇటీవల నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభం చేసి వార్డు ప్రజలకు అంకితం చేశారు. అనంతరం వార్డు ప్రజలతో ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో మీకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇచ్చిన హామీని పూర్తిస్థాయిలో నెరవేరుస్తూ వార్డు ప్రజల ఎన్నో ఏళ్ల నాటి ఆశయాన్ని నేడు నెరవేర్చడం జరుగుతుందని ఇదేవిధంగా ఏదైతే మీకు ఇచ్చిన మాట ఉందో అది నెరవేర్చడం జరిగింది అని అలానే మీరందరూ కూడా ఒకటిగా నిలిచి మన ప్రియతమ నాయకులు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి అండగా నిలిచి మళ్లీ రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని వార్డు ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ స్థానిక వార్డు కౌన్సిలర్లు రణభేరి చిన్నం నాయుడు, ఎడ్ల త్రినాధ, రణభేరి చిన్ననాయుడు, వైసీపీ సీనియర్ నాయకులు ఆకుల శ్రీనివాసరావు, ఇజ్జువరపు పోలి నాయుడు, రణభేరి సూర్యనారాయణ, సువ్వడ శ్రీనివాసరావు, కొండపల్లి నాగభూషన, విస్వేశ్వరార ప్రసాద్ రాయిగురు, నడిపేట రాము, అర్ల సూర్యారావు, తదితరులు పాల్గొన్నారు.

రాబోయేది టీడీపీ జనసేన ప్రభుత్వమే

విశాలాంధ్ర - దత్తిరాజేరు : గజపతినగరం నియోజకవర్గం టిడిపి -జనసేన ఉమ్మడి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ శనివారం చౌదంతివలస, పోరలి, భూపాలరాజపురం, సరాయి వలస గ్రామాల్లో పర్యటించారు. ముందుగా జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రూప కల్పన చేసిన సూపర్ సిక్స్ పథకాలును ప్రజలకు తెలియ జేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టిడిపి జనసేన ఉమ్మడి ప్రభుత్వమే వస్తుందని అన్నారు. ఉపాధి కల్పనలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందని అభివృద్ధి కుంటుపడిందని అన్ని వర్గాల ప్రజలపై పెను భారం పడిందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చప్ప చంద్రశేఖర్, టిడిపి నాయకులు మిత్తిరెడ్డి ఈశ్వరరావు, కె.కృష్ణాపురం సర్పంచ్ రామకృష్ణ, బంగారు నాయుడు, గుషిడి వేణు, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు

13 ,20వ డివిజన్లో టీడీపీ ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర - విజయనగరం అర్బన్ : శంఖా రావం - బాబు సూపర్ సిక్స్ కార్యక్రమంలో భాగంగా శనివారం విజయనగరం పట్టణం 20వ మరియు 13వ డివిజన్ లలో అరుంధతి కోలనీ, శాంతి నగర్, సాలిపేట, సాయిబుల వీధి, కొత్తపేట యాదవ వీధి, సాకేటి వేది, బంగారమ్మపేట మొదలగు ప్రాంతాలలో నియోజకవర్గ ఇంచార్జ్ పూసపాటి అదితి గజపతి రాజు ఇంటింటి ప్రచారం నిర్వహించి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను ప్రజలకు వివరించారు, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం - జనసేన ప్రభుత్వం ఏర్పడాలని ప్రజలందరికి తెలియజేసారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ పూసపాటి అదితి గజపతి రాజు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ అరాచక పాలనకు చరమగీతం పాడటానికి ప్రజలు ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని ఎదురు చూస్తున్నారన్నారు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడే వారిపై అక్రమ కేసులు పెట్టి కక్ష సాధింపు రాజకీయాలు చేయడం తప్ప ప్రజలకు చేసిన మంచి ఏమి లేదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే విజయనగరంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని త్రాగు నీరు, రహదారులు విస్తరణ, నూతన రహదారులు, విద్య, వైద్య సదుపాయాల కల్పన, పేదలకు పక్కా గృహాలు వంటి ఎన్నో కార్యక్రమాలు చేయడం జరిగిందని అన్నారు. యువత ఉద్యోగాలు లేక మత్తు పదార్థాలకు బానిసలై వారి జీవితాలు కోల్పోతున్నారని అన్నారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని, అందుచేతే తెలుగుదేశం జనసేన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయుటకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదవాడి సొంత ఇంటికల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : పేదవాడి సొంత ఇంటి కలను నెరవేర్చాడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. శనివారం పట్టణం లోని కొత్తవలస 5, 6, 7,8,9 వార్డుల పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జగనన్న లేఅవుట్లలో స్థలాలు వచ్చిన వారికి ఆ లేఅవుట్ రద్దు కావడంతో అక్కడి వారికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వెంకంపేట ప్రాంతంలో గల జగనన్న లేఅవుట్ లో ఇళ్ళ స్థలాలను గతంలో మంజూరు చేశామన్నారు.నాడు అక్కడ ఇళ్ళ స్థలాలు పొందిన లబ్ధిదారులు అందరికీ ఎమ్మెల్యే పట్టాలు చేయించి వార్డుల వారీగా వారిని గుర్తించి నేరుగా వారి వద్దకే వెళ్లి ఇళ్ళ పట్టాలను ఎమ్మెల్యే స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, మున్సిపల్ కమిషనర్ పి సింహాచలం, కౌన్సిలర్లు పి జయంతి, బి ఆనంద్, మజ్జి పారి నాయుడు, ఆర్ చిన్నం నాయుడు, కో ఆప్షన్ సభ్యులు ఏం వెంకట్రావు, జీసీఎస్ పట్టణ కన్వీనర్ జి. మాధవరావు, కన్వీనర్లు నేరేడుబిల్లీ సదానందం, గోగు గాయత్రి, ఆకుల శ్రీనివాసరావు, గృహసారదులు. కార్యకర్తలు, రెవిన్యూ అధికారులు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, లబ్ధిదారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో సీతంలో జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్ సమావేశం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో, జిల్లా యువ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి యూత్ పార్లమెంట్ విజయ వంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధికారి కె.ఉజ్వల్, మెడికల్ కౌన్సెలర్ త్రినాథ్ రావు, జిల్లా ఉపాధి అధికారి డి.అరుణ, సెట్విజ్ సిఈఓ రామగోపాల రావు, బాలల హక్కుల చైర్మన్ డాక్టర్ కె. అప్పారావువి. పృధ్వి, అకౌంటెన్స్ ఆఫీసర్ నెహ్రూ యువ కేంద్రం,సీతం కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ్ రావు, ప్రిన్సిపాల్ డా. డి.వి రామ మూర్తి, సీతం అధ్యాపకులు విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.జిల్లా యువజన అధికారి ఉజ్వల్ మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యాలు, సహ పాఠ్యాంశాలను పెంపొందించుకోవాలని, కరెంట్ అఫైర్స్‌లో పాల్గొని రాజకీయాలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. జిల్లా ఉపాధి అధికారి బి.అరుణ మాట్లాడుతూ యువతకు ప్రభుత్వం కల్పిస్తున్న ఉద్యోగావకాశాలు ఎన్నో ఉన్నాయని అన్నారుసెట్విజ్ సిఈఓ రామగోపాల రావు మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో విజయం సాధించేందుకు పోటీ తత్వాన్ని పెంచుకోవాలని సూచించారు. బాలల హక్కుల చైర్మన్ డా.కేసలి అప్పారావు మాట్లాడుతూ విద్యార్థులు పోటీ తత్వాన్ని పెంపొందించుకోవాలని, శారీరక, మానసిక శక్తిని పెంపొందించుకుని జీవితంలో లక్ష్యాలను సాధించాలన్నారు. సీతం డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు మాట్లా డుతూ విద్యార్థులు విద్య మరియు సామాజిక అంశాలలో చురుకుగా ఉండాలని సూచించారు. సీతం ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి. రామమూర్తి మాట్లాడుతూ విద్యార్థుల కెరీర్ పట్ల క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. సీతం విద్యార్థులు మాక్ పార్లమెంట్ సెషన్‌తో పాటు, సాంస్కృతిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు.

న్యాయ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి టి వాసుదేవన్

విశాలాంధ్ర - బొబ్బిలి : సమాజంలో ప్రతి ఒక్కరు భారత న్యాయ చట్టాల పైన అవగాహన పెంపొందించుకోవాలని మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి టి.వాసుదేవన్ పిలుపునిచ్చారు. శనివారం మండలం పారాది గ్రామంలో మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి టి.వాసుదేవన్ ఆధ్వర్యంలో ప్రజలకు న్యాయ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ అవగాహన సదస్సులో మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి టి.వాసుదేవన్ మాట్లాడుతూ మండల న్యాయ సేవా సంస్థ ద్వారా అర్హులైన పేదలకు ఉచిత న్యాయ సేవలు పొందవచ్చని ఈ ఉచిత న్యాయ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం పోక్సో చట్టం, ముందస్తు అరెస్టులు, మహిళలు అక్రమ రవాణా, బాలల చట్టాలు, రెవెన్యూ చట్టాలు, విద్యా హక్కు చట్టం తదితర చట్టాల పైన అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం రోహిణీరావు, న్యాయవాది అల్లాడ నగేష్, తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాలు వద్ద ఈ క్రాప్ట్ జాబితాలు ప్రదర్శన

విశాలాంధ్ర - పాచిపెంట : ఈ క్రాప్ సోషల్ ఆడిట్లో భాగంగా రైతు భరోసా కేంద్రాల వద్ద ఈ క్రాప్ జాబితాను మార్చి ఒకటి నుండి మూడవ తారీఖు వరకు ప్రదర్శించడం జరుగుతుందినీ మండల వ్యవసాయ అధికారి తిరుపతి రావు తెలిపారు. ఈ క్రప్ నమోదు పూర్తి పారదర్శకంగా జరగాలని ఉద్దేశంతో రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ గుంటూరు వారి ఆదేశాల ప్రకారం ఈ పంట నమోదు వివరాలను రైతు భరోసా కేంద్రాల వద్ద ప్రదర్శన జరుగుతుందని అన్నారు.అలాగే రైతుల సమావేశాలు నిర్వహించి మార్చి మూడవ తారీకు వరకు ఈ పంట లో నమోదైన వివరాలను రైతులకు తెలియజేయడం జరుగుతుందని వ్యవసాయ అధికారి కే తిరుపతి రావు అన్నారు. పాంచాలి మాతుమూరు గ్రామాలలో రైతు భరోసా కేంద్రాల వద్ద ఈ పంట జాబితా ప్రదర్శనను శనివారం పరిశీలించారు . ఈ పంట జాబితాలో నమోదైన తప్పులను రైతులు రైతు భరోసా కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్న దరఖాస్తు ద్వారా తప్పులను సరిదిద్దుకునే అవకాశం మార్చి 5వ తారీఖు వరకు పొడిగించడం జరిగిందని తెలిపారు. సవరించిన చివరి జాబితాను మార్చి 8వ తారీఖున రైతు భరోసా కేంద్రాలలో అందుబాటులో ఉంటుందని రైతులందరూ ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

లిప్ బోధన పద్ధతులను తప్పని సరిగా పాటించాలి : డిఈఓ పగడాలమ్మ

విశాలాంధ్ర - సీతానగరం : పాఠశాలల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న లిప్ ద్వారా బోధన పద్ధతులు తప్పని సరిగా పాటించి విద్యార్థులకు బోధించాలని మన్యం జిల్లా విద్యాశాఖాధికారిణి గార పగ దాలమ్మ తెలిపారు. శనివారం ఆమె స్థానికజిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఉన్నతపాఠశాలలో ఎఫ్ఏ-4 టాపర్స్‌ను అభినందించారు. పదవతరగతి విద్యార్థుల నుద్దేశించి మాట్లడుతూ పరీక్షలకు సిద్ధం కావాలని, బాగారాసి ఉత్తమఫలితాలు సాధించాలని కోరారు. లిప్ ప్రక్రియద్వారా విద్యార్థులను తీర్చిదిద్దాలని, పాఠ్యప్రణాళిక, టి.యల్.ఎమ్.ని ఉపయోగించి పాఠ్యబోధన జరగాలని ఉపాధ్యాయులకు సూచనలిచ్చారు. మధ్యాహ్నభోజన పథకాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఇల్లా ప్రసన్నలక్ష్మి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

పది పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణతకు కృషి : అన్నా దొరై

విశాలాంధ్ర- సీతంపేట : ఐటీడీఏ పరిధిలో గల 29 ఆశ్రమ పాఠశాలలు మరియు ఏపీ రెసిడెన్షియల్ స్కూల్స్, మినీ గురుకుల పాఠశాలలు, ఏకలవ్య పాఠశాలలో 2024 సంవత్సరం గాను 1830 మంది విద్యార్థులు 10 పరీక్షలకు హాజరవుతున్నారని, శత శాతం ఉత్తీర్ణతకు కృషి చేయడం జరుగుతుందని గిరిజన సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ అన్నా దొరై విశాలాంధ్రకు తెలిపారు. పదవ తరగతి పరీక్షలు ఈనెల మార్చి 18 వ తేదీ నుండి 30వ తేదీ వరకు జరగనున్న నేపథ్యంలో విద్యార్థులు పూర్తిస్థాయిలో చదువుతూ పరీక్షలకు సిద్ధమవుతున్నారని, సబ్జెక్టు ఉపాధ్యాయులు కూడా తమవంతు కృషి చేస్తున్నారని తెలిపారు పరీక్షలు ఉన్నటువంటి స్కూలుకు ప్రత్యేక అధికారుల ద్వార పర్యవేక్షణ చేసి వారికి సులభతరంగా పాఠ్యాంశాలు అర్థమయ్యే విధంగా మెలకువలు నేర్పాలని ఉపాధ్యాయులకు సూచించుతున్నారని తెలిపారు. పది పరీక్షల్లో ఎటువంటి మాస్ కాపీయింగ్ కు త్రోవ లేకుండా పకడ్బందీగా పది పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని డిడి తెలిపారు.

డా.బి.మురళీకృష్ణకు లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డు

విశాలాంధ్ర - భోగాపురం : అవంతి ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.బి. మురళీకృష్ణ కు లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డు ను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెడికల్ అండ్ ఇంజినీరింగ్ రీసెర్చర్స్ సొసైటీ వారు ప్రధానం చేసారు. డా. బి.మురళీకృష్ణ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలోని థెర్మల్ ఇంజనీరింగ్, ఇంటర్నల్ కంబషన్ ఇంజిన్ అంశములో నూతన ఆవిష్కరణలు చేపట్టారు. పరిశోధనలలో అత్యున్నత ప్రతిభ కనబరిచి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో పుస్తక ప్రచురణలు చేసారు. మెకానికల్ ఇంజనీరింగ్ విద్యలో నూతన సాంకేతిక ఆలోచనలతో ఎంతో మందికి మార్గనిర్దేశం చేసినందుకు గాను అసాధారణమైన అంకితభావం, సహకారానికి విశిష్ట గుర్తింపుగా ఆర్యభట్ట విభాగంలో ఈ అవార్డును బహుకరించారు. హైదరాబాద్ సి.ఎం.ఆర్ టెక్నికల్ క్యాంపస్ లో నిర్వహించిన ఈ కార్యక్రమములో ఆయనకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెడికల్, ఇంజినీరింగ్ రీసెర్చర్స్ సొసైటీ ఇన్ని ట్యూషన్ మెంబర్షిప్ ఐ.డి : ఎ.ఐ.ఎం.ఇ ఆర్.ఎస్ - ఐ.ఎం.ఎస్97 లభించింది. ఈ సందర్భంగా అవంతి కళాశాల యాజమాన్యం, ఆధ్యాపక బృందం ప్రిన్సిపాల్ డా.బి.మురళీకృష్ణను అభినంధించారు.

ఏపీ ఆదర్శ (మోడల్) పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం : ప్రిన్సిపాల్ రామలక్ష్మి

విశాలాంధ్ర - కురుపాం : ఏపి ఆదర్శ (మోడల్) పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గానూ 6వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నామని ప్రిన్సిపాల్ వి.రామలక్ష్మీ తెలిపారు. మార్చి 3 నుండి ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని, ఏప్రిల్ 21న ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 వరకు స్థానిక ఆదర్శ పాఠశాలలో 5వ తరగతి స్థాయి సిలబస్ తో తెలుగు/ ఇంగ్లీషు మీడియములో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమంలో మాత్రమే బోధిస్తారని, చదువుకోవడానికి ఎలాంటి ఫీజులు కట్టనవసరం లేదని పేర్కొన్నారు. ప్రవేశ పరీక్ష కోసం ఓసీ, బీసీ విద్యార్థులు రూ. 150 ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ. 75 లను మార్చి 2 నుంచి మార్చి 31 వరకు %net banking/credit/debit card% లను ఉపయోగించి %ఖుఎవత్ +ఫ్వఖుం% ద్వారా పరీక్ష రుసుము చెల్లించాలని తెలిపారు. తద్వారా కేటాయించిన జనరల్ నెంబరు ఆధారంగా ఏదైనా ఇంటర్నెట్ కేంద్రంలో %ఖఖ.ఎంవ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% లేదా %ఞ్జూం://ఖజూఎం.ఖజూఙట-ం౦.ఱఅ% దరఖాస్తు చేసుకోవాలని కోరారు.లేదా నేరుగా ఆధార్, పాస్ ఫోటో లతో పాఠశాల ను సంపాదిస్తే అక్కడే దరఖాస్తులు ఆన్లైన్ చేయబడతాయనితెలిపారు. ఆబ్జెక్టివ్ టైపులో ఉన్న ప్రవేశ పరీక్షలోఓసీ, బీసీ అభ్యర్థులకు 35 మార్కులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు కనీసం 30 మార్కులు సాధించాలి. ప్రతిభ ఆధారంగా, రిజర్వేషన్ నిబంధనల ప్రకారం సీట్లు కేటాయించబడతాయని తెలిపారు. మరిన్ని వివరాలకు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ను నేరుగా సంప్రదించవచ్చునన్నారు.కురుపాం ఆదర్శ పాఠశాల లో ఆరవ తరగతి కి 100సీట్లు ఖాళీ గా ఉన్నాయని తెలిపారు.

ప్రవేశ అర్హత :

1) వయస్సు: ఓసీ, బీసీ విద్యార్థులు 01-09-2012 నుండి 31-08-2014 మధ్య, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 01-09-2010 నుండి 31-08-2014 మధ్య జన్మించినవారై ఉండాలి.

2) సంబంధిత జిల్లాలో ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాల్లో నిరవధికంగా 2022-23, 2023-24 విద్యా సంవత్సరాలు చదివి, 2023-24 విద్యా సంవత్సరంలో 5వ తరగతి చదువుతూ ప్రమోషన్ అర్హత పొంది ఉండాలి.

3) దరఖాస్తు చేయదానికి ముందుగా వివరాలతో కూడిన సమాచార పత్రము కొరకు %www.cse.ap.gov.in% లేదా %https://apms.apcfss.in%/ చూడగలరు.

రాగిపిండి పంపిణీని ప్రారంభించిన జెసీ కార్తీక్

విశాలాంధ్ర - విజయనగరం : ఎండియు వాహనాల ద్వారా రాగిపిండి పంపిణీని జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ ప్రారంభించారు. స్థానిక కెఎల్‌పురం రామమందిరం వద్ద శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో లబ్దిదారులకు రాగిపిండి ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం బలవర్ధక పోషకాహారమైన రాగిపిండిని ప్రభుత్వం సరఫరా చేస్తోందని చెప్పారు. కిలో రాగిపిండి ప్యాకెట్‌కు కార్డుదారులు రూ.11 చెల్లించాలని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రతీఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. రాగిపిండి కావాల్సిన వారికి ఒక కిలో బియ్యం తగ్గించి ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. రేషన్ సరుకుల సరఫరాను తనిఖీ చేశారు. బయోమెట్రిక్ పనిచేయనివారికి ఐరిష్ ద్వారా రేషన్ సరుకులను పంపిణీ చేయాలని ఆదేశించారు. ప్రతీఒక్కరూ ప్రభుత్వం సరఫరా చేస్తున్న బియ్యాన్ని వినియోగించాలని జెసి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరా అధికారి కె.మధుసూదనరావు, తాశిల్దార్ ఎవి రత్నం, సిఎస్‌డిటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు శ్రమదానం

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం శ్రీ సాయిరాం డిగ్రీ కళాశాల జాతీయ సేవాపథకం (ఎన్ఎస్ఎస్) వాలంటీర్లు శనివారం రెండవ రోజు కార్యక్రమంలో బాగంగా రోడ్లు పరిశుభ్రత మరియు పారిశుధ్యం కార్యక్రమం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అడ్డాపుశీల ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రం చేశారు. రెండవ రోజు కార్యక్రమంలో బాగంగా పార్వతీపురం పట్టణం సర్కిల్ ఇన్ స్పెక్టర్ అనుమతితో పట్టణ నాలుగు రోడ్ల కూడలిలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించడం గురించి అవగాహన కల్పిస్తూ విద్యార్థినీ, విధ్యార్థులు సూచనలు చేశారు. పట్టణ సబ్ ఇన్ స్పెక్టర్ రవీంద్ర పాల్గొని విద్యార్థినీ, విద్యార్థుల సేవలను కొని యాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రతినిధి పెంట అప్పారావు, ప్రిన్సిపల్ జి. శ్రీధర్, కళాశాల స్వచ్ఛభారత్ కమిటీ కన్వీనర్ రమణబాబు, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారులు డి.దేవి, తిరుపతిరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఓక్లాండ్ పాఠశాలలో సైన్స్ ఆవిష్కరణలు



విశాలాంధ్ర - పూసపాటిరేగ : విద్యార్థులు లో దాగి ఉన్న సృజనాత్మ కతను వెలికి తీసే అద్భుత ఆవిష్కరణలు చేసే విధంగా ఓక్లాండ్ పాఠశాలలో శనివారం ఓక్ మహెూత్సవ సైన్స్ ప్రాజెక్ట్ జరిగింది. ఈ ప్రదర్శన ఎంఈఓ జి. రాజ్ కుమార్ ప్రారంభించారు. విద్యార్థులు తరగతుల వారీగా సుమారు 200 పైగా సైన్స్ ప్రాజెక్ట్ లు తయారుచేసి. వాటిని వివరించారు సైన్సు ,గణితం ,అంబులెన్స్ సర్వీస్ కొత్త విధానం, కిడ్నీ డయాలసిస్ లో రక్త మార్పిడి, సౌర శక్తి, హైడ్రో పవర్ విధానం వంటి అనేక ప్రాజెక్టులు గురించి విద్యార్థులు వివరించారు. ఎంఈఓ పాప నాయుడు, ఎంపీపీ మహంతి కళ్యాణి, జడ్పిటిసి సీతాలక్ష్మి విద్యార్థుల్ని అభినందించారు కరస్పాండెంట్ పాల్గొనవాసరావు, పాఠశాల చైర్మన్ శివన్నారాయణ, డైరెక్టర్ ప్రిన్సిపల్ సిహెచ్ రవి ఆహ్వానితులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

శృంగవరపుకోటలో ఐటీడీఏ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - వేపాడ : విజయనగరం జిల్లాలో ఉన్న గిరిజనుల సమగ్ర అభివృద్ధి కోసం శృంగవరపుకోటలో ఐటీడీఏ సంస్థ ఏర్పాటు చేసి గిరిజనులను అదుకోవాలని సిపిఎం నేత చల్లా జగన్ డిమాండ్ చేసారు. శనివారం కొండగంగుపూడి, చిట్టివాణిపాలెం, కోటయ్యగరువు, బందవలస గిరిజన గ్రామాలు పర్యటించి ఆందోళన నిర్వహించారు. అనంతరం జగన్ మాట్లాడుతూ గతంలో పార్వతీపురం ఉన్న ఐటీడీఏ పార్వతీపురం జిల్లా కు మారిపోవడంతో విజయనగరం జిల్లా పరిధిలో వేపాడ, శృంగవరపుకోట, గంట్యాడ, బొండపల్లి,మెంటాడ, కొత్తవలస, మండలాలలో ఉన్న గిరిజనులకు గిరిజనులుగా ఎటువంటి ప్రతేక సదుపాయాలు గాని, ఉద్యోగ, ఉపాధి లేక చదువుకున్న యువతకు అన్యాయం జరుగుతుందన్నారు. 1/70 చట్టం అమలుకాక, ఐటీడీఏ పరిధిలో లేక చదువుకున్న గిరిజన యువకులుకు ఉపాధి లేక కూలికి ఆశపడి గంజాయి కేసుల్లో యువత జైల్లులో మగ్గుతున్నారన్నారు. జనాభాలో 8శాతం వెనుకబడి ఉన్న గిరిజనులను అదుకో వలసిన బాధ్యత అధికారులు, ప్రభుత్వంపై ఉందన్నారు. వెంటనే విజయనగరం జిల్లాకు శృంగవరపుకోటలో ఐటీడీఏ నెల్కొలపాలని గిజిరిజనులతో కలిసి డిమాండ్ చేసారు.

పోలింగ్ కేంద్రాల లోకేషన్ మార్పు ప్రతిపాదనలు

కలెక్టర్ నిషాంత కుమార్

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : జిల్లాలో ప్రస్తుతం ఉన్న పోలింగ్ కేంద్రాలలో అదనంగా సహాయక కేంద్రం ఏర్పాటు, పోలింగ్ కేంద్రం పేరు మార్పు, లోకేషన్ మార్పు పై ప్రతిపాదనలు పంపిస్తున్నట్లు రాజకీయ పార్టీల ప్రతినిధులకు జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ తెలిపారు. శనివారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరు చాంబరులో సమావేశం నిర్వహించారు. జిల్లాలో 1031 పోలింగు కేంద్రాలను 769 పోలింగు స్టేషను ప్రాంతాలలో ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిలో 244 పోలింగ్ కేంద్రాల పేర్లు మార్పునకు, 26 పోలింగ్ కేంద్రాల లోకేషన్ మార్పునకు ప్రతిపాదనలు సమర్పిస్తున్నట్లు చెప్పారు. ఇందులో పాలకొండ నియోజక వర్గంలో 120 పోలింగ్ కేంద్రాల పేర్లు మార్పునకు, 12 పోలింగ్ కేంద్రాల లోకేషన్ మార్పునకు, కురుపాంలో 5 పోలింగ్ కేంద్రాల పేర్లు మార్పునకు, 8 పోలింగ్ కేంద్రాల లోకేషన్ మార్పునకు., పార్వతీపురంలో 87 పోలింగ్ కేంద్రాల పేర్లు మార్పునకు, 2 పోలింగ్ కేంద్రాల లోకేషన్ మార్పునకు., సాలూరులో 32 పోలింగ్ కేంద్రాల పేర్లు మార్పునకు, 4 పోలింగ్ కేంద్రాల లోకేషన్ మార్పునకు ప్రతిపాదనలు వచ్చాయని, వాటిని ఆమోదం కొరకు పంపిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఇన్ ఛార్జ్ జిల్లా రెవిన్యూ అధికారి జి.కేశవ నాయుడు, తెలుగు దేశం పార్టీ ప్రతినిధి జి.వెంకట నాయుడు, భారతీయ జనతా పార్టీ ప్రతినిధి పారిశర్ల అప్పారావు, బిఎస్పి ప్రతినిధి టి. వెంకటరమణ, సిపిఐ(ఎం) పార్టీ ప్రతినిధి పి.రాజశేఖర్, వై యస్ ఆర్ సీపీ ప్రతినిధి కె. మల్లేశ్వరరావు, ఆప్ పార్టీ ప్రతినిధి పి.రవి కుమార్, జనసేన ప్రతినిధి పైలా శ్రీనివాస రావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎ శ్రీనివాస రావు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి

విశాలాంధ్ర - మక్కువ : మన్యం జిల్లా డి.శిర్లాం గ్రామ కాపరస్తులు రెడ్డి. నారాయణమ్మ కు అత్యవసరము గా బ్లడ్ అవసరం ఏర్పడడం వలన పార్వతీపురం ఏరియా ఆసుపత్రికి స్వయంగా వెళ్లి డొనేట్ చేసిన ఎం ఎస్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మరడ.శ్రీనివాసరావు. ఈ విధంగా లైవ్ బ్లడ్ బ్యాంక్ ను ప్రారంభించి ఒక మంచి కార్యక్రమం నకు శ్రీకారం చుట్టడం జరిగింది. ఇక నుంచిమక్కువ మండలం లో ఎవరికైనా బ్లడ్ అవసరమైతే మా ఎంఎస్ఆర్ ఫౌండేషన్ ను సంప్రదిస్తే మీకు మేము నిరంతరం బ్లడ్ డొనేట్ చెయ్యడానికి మా ఎం ఎస్ ఆర్ ఫౌండేషన్ యువసేన సిద్ధంగా వున్నారని తెలియపరచడానికి సంతోషిస్తూ యున్నాం. ఏ కార్యక్రమమైనా ముందుగా ఎం ఎస్ ఆర్ ఫౌండేషన్ చేసి నలుగురు తో చేయించే అలవాటు లో భాగంగా ఈ రోజు తనతో ప్రారంభించడం జరిగింది. ఎమ్మెస్సార్ ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో మెడికల్ క్యాంపులో నిరు పేదలకు అండగా అనే కార్యక్రమాల్లో ముందుండి నడిపించి ఫౌండేషన్ ఎంఎస్ఆర్ ఫౌండేషన్‌కే సాధ్యం అయింది.

గిరిజనులకు అండగా నిలిచేందుకు మెగా వైద్య శిబిరం : ఎస్పీ విక్రాంత్ పాటిల్

విశాలాంధ్ర - కొమరాడ : మండలం, కూనేరు గ్రామంలోని %వీరా% స్కూల్ ఆవరణలో జిల్లా పోలీసుశాఖ ఆధ్యర్యంలో తిరుమల మెడికవర్,కొమరాడ మరియు రెడ్ క్రాస్ స్వచ్ఛంద సంస్థ వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరంను పిబ్రవరి 02, శనివారం నాడు నిర వ్హహించారు. ఈ మెగా వైద్య శిబిరానికి పార్వతీ పురం మన్యం జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్, ఐపిఎస్ ముఖ్య అతిథిగా హాజరయి ఉచిత మెగా వైద్య శిబిరంను ప్రారంభించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మారు మూల గిరిజన గ్రామాలకు సహాయ పడుతూ, గిరిజనులకు అండగా నిలి చేందుకు గాను, కమ్యూనిటీ పోలీ సింగులో భాగంగా మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించా మన్నారు. ఈ వైద్య శిబిరం నిర్వహించాలనే ఆలోచన రాగానే తిరుమల మెడికవర్ వైద్యులు,కొమరాడ వైద్యులు సుమారు 10 మంది వైద్య బృందం మరియు రెడ్ క్రాస్ సభ్యులు తమవంతు సహాయాన్ని, సేవలను అంది ంచేందుకు ముందుకు వచ్చారని కొని యాడుతూ, కృతజ్ఞతలు తెలిపారు. ప్రతీ ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూ పాలని, అలా చూపడంతోనే భవిష్యత్తులో



ఆరోగ్యం జీవించగలమన్నారు. మెగా వైద్య శిబి రంలో కంటికి సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ఆప్తమాలజిస్టు, గుండెకు సంబంధించి కార్డియాలజీ, గైన కాలజిస్టు, జనరల్ సర్జన్, ఫిజీషియన్ వైద్యులు ఉన్నారని, వీటితోపాటు బ్లడ్ ప్రెజర్, సుగర్ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. వైద్యులు వ్రాసిన మందులను కూడా ఉచి తంగా అందిస్తామని, వాటిని సక్రమంగా వాడి, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి, తగు జాగ్రతలు పాటించి నట్లయితేనే ఈ వైద్య శిబిరం నిర్వహించిన ఉద్దేశ్యం, లక్ష్యం నెరవేరు తుందన్నారు. పార్వతీ పురం ఏఎస్పీ సునీల్ షరోన్, ఐపిఎస్ మాట్లా డుతూ మారుమూల గిరిజనులు ఆరోగ్య పరమైన ఇబ్బందులతో జీవిస్తూ, తగిన వైద్యం పొందేందుకు అవసరమైన ఆర్థిక పరిస్థితులు లేని కారణంగా ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని గుర్తించి, గిరిజనులు ప్రధానంగా ఎదుర్కొంటున్న కంటి సమస్యలు, హృద్రోగం, గర్భాశయ సమస్యలు మరియు ఇతర ఆరోగ్యపరమైన సమస్యల పరిష్కారానికి ఆయా రంగాల్లో నిపు ణులను ఈ మెగా వైద్య శిబిరంలో పాల్గొనే విధంగా జిల్లా ఎస్పీగారు చర్యలు చేపట్టారని, ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ మెగా వైద్య శిబిరంలో సుమారు 500 మంది గిరిజనులు మారుమూల గిరిజన గ్రామాల నుండి హాజరుకాగా, వారికి ఆప్తమా లజిస్టు, గైనిక్, జనరల్ సర్జన్ లు వివిధ రకాల పరీక్షలను ఉచితంగా నిర్వహించి, వారికి ఉచితంగా మందులను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ పాటుగా పార్వతీపురం సబ్ డివిజన్ ఏఎస్పీ సునీల్ షరోన్, ఐపిఎస్ పార్వతీపురం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.రవికుమార్, కొమరాడ ఎస్ఐ కె.నీలకంతమ్, పార్వతీపురం రూరల్ ఎస్ఐ దినకర్ మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, తిరుమల మెడికవర్ వైద్యులు, కొమరాడ వైద్యులు, రెడ్ క్రాస్ సభ్యులు, గ్రామా పెద్దలు,యువత మరియు పెద్ద సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.

ప్రలోభాలకు త్రోవ లేకుండా ఎన్నికలు జరిపించాలి



విశాలాంధ్ర - సీతంపేట : త్వరలో జరగబోయే ఎన్నికల్లో ఎటువంటి ప్రలోభాలకు త్రోవ లేకుండాఎన్నికల ఓటింగ్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా స్వీప్ నోడల్ అధికారి రాజశేఖర్ అన్నారు. శనివారం పాలకొండ నియోజకవర్గంలోని బి ఎల్ ఓ లతో ఐటీడీఏ ఎస్సార్ శంకరన్ సమావేశం మందిరంలో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమ, నిబంధనలను బి ఎల్ వో లు అందరూ తెలుసుకోవాలని అన్నారు. ఎన్నికలకు అందరూ సమాయత్తం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల తహశీల్దార్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పోలియో చుక్కలు వేయిద్దాం

విశాలాంధ్ర - భోగాపురం : ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ తమ పిల్లలకు విధిగా పోలియో చుక్కలు వేయించాలని పిట్టపేట ప్రాథ మిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పల్ల సూరి బాబు పేర్కొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, పిల్లలు, వారి తల్లితండ్రులతో గ్రామంలో ర్యాలీ చేపట్టారు. అలాగే గ్రామంలో 5 సంవత్సరాల్లోపు పిల్లలు ఉన్న ఇండ్లను సందర్శించి తప్పని సరిగా పోలియో చుక్కలు వేయించాలని చెప్పి అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పోలియో చుక్కలు వేయించ కుంటే పిల్లలు అనారోగ్య పాలవడమే కాకుండా అంగవైకల్యానికి గురవుతారని అన్నారు. పోలియో చుక్కలు వేయడం ద్వారా పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారని, రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుందని అన్నారు. పోలియో నివా రణకు ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలు అమో ఘమని కొనియాడారు. అందరం కలసి పోలియో రహిత సమాజ నిర్మాణంలో బాగస్వాములవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఎల్. రాధా, పిల్లలు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

సీతానగరం బ్రిడ్జి పనులు తక్షణమే మంజూరు చేయండి



విశాలాంధ్ర - పార్వతీపురం : సీతానగరం బ్రిడ్జి పనులను తక్షణమే మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కోరారు. జిల్లా కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా కె యస్ జవహర్ రెడ్డి శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సీతానగరం బ్రిడ్జి అత్యవసరమని, ప్రతిపాదనలు సమర్పించడంజరిగిందని, మంజూరు చేయాలని కోరారు. దీనిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్పందిస్తూ వివరాలు తనకు నేరుగా సమర్పించాలన్నారు. జిల్లాలో సర్వే పూర్తి అయిన ప్రదేశాల్లో సర్వే రాళ్ళు పాతడం జరుగుతుందని, వేగవంతం చేస్తామని తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా కె యస్ జవహర్ రెడ్డి మాట్లాడుతూ ఎంఎస్ఎంఇల సర్వే పక్కాగా నిర్వహించాలన్నారు. వేసవి దృష్ట్యా తాగు నీటిపై దృష్టి సారించాలని ఆదేశించారు. ఉపాధి హామీ పనుల ప్రదేశం వద్ద తాగునీరు అందుబాటులో ఉండాలని, షామియానాలు ఏర్పాటు చేసి నీడ కల్పించాలని అన్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర వచ్చే చర్యలు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ మరియు పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కె రామచంద్ర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి. జగన్నాథ రావు, జిల్లా వ్యవసాయ అధికారి కె.రాబర్ట్ పాల్, జిల్లా పరిశ్రమల అధికారి ఎం.వి.కరుణాకర్, జిల్లా వ్యవసాయ వాణిజ్య మార్కెటింగ్ అధికారి ఎల్ అశోక్ కుమార్ పాల్గొన్నారు.

పల్స్ పోలియో అవగాహన ర్యాలీ



విశాలాంధ్ర - బెలగాం : జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. జగన్నాథరావు ఆదేశాల మేరకు పల్స్ పోలియో అవగాహన ర్యాలీని డిఎంఓ డాక్టర్ టి. జగన్మోహన్ రావు ఆధ్వర్యంలో స్థానిక జిల్లా ఆసుపత్రి నుండి ప్రారంభించారు. పల్స్ పోలియో స్లోగన్స్ తో నినాదాలు చేస్తూ పట్టణ ప్రధాన రహదారి గుండా ర్యాలీ నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డా. జగన్మోహన్ రావు మాట్లాడుతూ మార్చి3వ తేదీ ఆదివారం నాడు జరగబోయే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని, పలు శాఖలతో సమన్వయం ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐదేళ్ళ లోపు పిల్లలకు నోటి ద్వారా రెండు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు.ఇప్పటికే జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. జగన్నాథరావు పల్స్ పోలియో కార్యక్రమానికి సంబందించిన మార్గ దర్శకాలు జారీ చేసి, జిల్లా వ్యాప్తంగా కార్యచరణ సిద్ధం చేయడం జరిగిందన్నారు. ర్యాలీలో పిపి యూనిట్ వైద్యాధికారులు డాక్టర్ విజయమోహన్, డాక్టర్ లావణ్య, డెమో యోగీశ్వరరెడ్డి, సూపర్ వైజర్స్ పుష్ప, ఇందిర, సర్వేశ్వరరావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ప్రారంభమైన ద్వితీయ సంవత్సరం పరీక్షలు

విశాలాంధ్ర - కొమరాడ : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం నుంచి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. చీఫ్ సూపరింటెంట్ జి సత్యనారాయణ డిపార్ట్మెంటల్ అధికారి జి తేజేశ్వర్ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ పరీక్షలకు మండలంలో గల కొమరాడ సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల విద్యార్థినులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, కేజీబీవీ విద్యార్థులు పరీక్ష రాసినట్లు తెలిపారు. మొదట పరీక్షకు 281 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 264 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు తెలిపారు. 17 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదని డివో తెలిపారు.

ఎస్.కోట తహశీల్దారుగా ఎస్.కిరణ్ కుమార్ బాధ్యతలు స్వీకరణ



విశాలాంధ్ర - శృంగవరపుకోట : శృంగవరపు కోట మండల తహశీల్దారుగా ఎస్.కిరణ్ కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన బొబ్బిలి నుంచి బదిలీపై వచ్చారు. ఇక్కడ తహ శీల్దారుగా పనిచేసిన డి.శ్రీనివాసరావు గరివిడి మండలానికి బదిలీ అయ్యారు. కాగా ఇప్పట వరకు పనిచేసిన తహశీల్దార్ శ్రీనివాసరావు విశాఖపట్నం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పెందుర్తి నేటివ్ కావడం, ఇదే పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఎస్.కోట అసెంబ్లీ సిగ్మెంట్ ఉండటంతో ఎన్నికల కమిషన్ నిబంధనలు మేరకు బదిలీ కావాల్సి వచ్చింది.

సంగమేశ్వర స్వామి జాతరకు ముహూర్తపు పురాట

విశాలాంధ్ర - వంగర : సంగాంలో త్రివేణి నది సమీపంలో పురాతనము. బలరామస్వామితో ప్రతిష్టించిన పంచలింగాల్లో ఒకటైన. శ్రీ సంగమేశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి సందర్భంగా ఎని మిదవ తేదీ నుండి 13వ తేదీవరకు జరుగు. ఉత్సవాలకు సందర్భంగా. శనివారం ఆలయ కమిటీ చైర్మన్ బోను నాగరాజు ఆధ్వర్యంలో ముహూర్తం రాట వేసినట్లు ఆలయ చైర్మన్ నాగరాజు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శివకేశ్వరరావు ఆలయ కమిటీ మెంబర్లు. ఎంపీటీసీ ప్రతినిధి గేదెల రామకృష్ణ. ఉగిరి ముత్యాలరావు. బొత్రోతు కృష్ణ. ఆలయ ప్రధాన అర్చకులు సిద్ధాంతం గణపతి పాల్గొన్నారు

వ్యవసాయంలో ఆధునిక యంత్ర పరిజ్ఞానం అవసరం



విశాలాంధ్ర - శృంగవరపుకోట : ప్రస్తుత వ్యవ సాయ రంగంలో రోజు రోజుకీ పెరుగుతున్న కూలీల కొరత, ఖర్చులు దృష్టిలో ఉంచు కొని ఆధునిక యంత్ర పరిజ్ఞానం కలిగి ఉండటం రైతులుకు అత్యంత అవసరం అని ఎస్.కోట మండల వ్యవసాయాధికారి కె.రవీంద్ర అన్నారు. ఎస్.కోట మండలం సంతగవిరమ్మపేట, కిల్తంపాలెం పంచాయతీ కాపుసొంపురం గ్రామాల్లో శనివారం డ్రోన్ సాయంతో పంట పొలాల్లో పురుగుమందు పిచికారీ పనులను ఏవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుకాల పంటలలో వస్తున్న చీడ పీడల నివారణ కొరకు రైతన్నలు పడుతున్న కష్టాలు వర్ణించలేనివని తెలిపారు. ప్రతి ఏటా మనదేశంలో ఈ విషపూరితమైన పురుగుమందుల పిచికారి సమయంలో వ్యక్తిగత జాగ్రత్తలు పాటించకపోవడం వలన ఎంతోమంది రైతులు విగత జీవులు అవుతున్నారని స్పష్టం చేశారు. ఇకపై ఇటువంటి కష్టనష్టాలకు తావు లేకుండా శ్రీకాకుళం జిల్లా పైడి భీమవరం నందుగల డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ వారు డ్రోన్ సహాయంతో పురుగుమందుల పిచికారి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. తక్కువ శ్రమతో నీటి వనరులను ఆదా చేసుకుంటూ సకాలంలో పురుగు మందులు పిచికారి చేసు కొనుటకు ఈ డ్రోన్లు ఎంతగానో ఉపయోగపడతాయని ఏవో రవీంద్ర వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అసిస్టెంట్ ఎల్.రవి, గ్రామ రైతులు, రెడ్డీస్ ఫౌండేషన్ సర్వీస్ పైలెట్స్ కృష్ణ, ఉదయ్, ధనుంజయ్, ఏసు పాల్గొన్నారు.

మంచినీటి కొళాయిల వద్ద కమిషనర్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - రాజాం : విజయనగరం జిల్లా రాజాం మున్సి పాలిటీ పరిధిలో గత కొద్ది రోజు లుగా తాగునీటి కొళా యిలో మురికి నీరు వస్తు న్నది అని ఆరోపణలపై ఈరోజు ఉదయం మున్సిపల్ కమిషనర్ జె.రామప్పలనాయుడు పలు వార్డులలో మంచినీటి కుళాయిలు వద్ద ఆకస్మిక తనిఖీ నిర్వహించి కొళా యిలో మురుకి నీరు వస్తుందా, మంచినీరు వస్తుందా అని స్వయంగా నీళ్లు తాగి పరీక్షించారు. కమిషనర్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో కొళాయిలో మురికి నీరు వస్తుందని తన దృష్టికి రావడంతో ఈరోజు తనిఖీలు నిర్వహించామని తెలిపారు. రానున్న వేసవి కాలంలో మంచినీటి కి ఎటువంటి ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసు కోవాలని, ప్రతినెల మంచినీటి ట్యాంకులు క్లీనింగ్ చేయించాలని, ఇకపై ఇటువంటి ఫిర్యాదులు వస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ పొన్నాడ. వెంకటరామ్ రాజు, ఏఈ కె.భాగ్యలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

వేపాడ తహశీల్దార్‌గా సత్యం

విశాలాంధ్ర - వేపాడ : వేపాడ మండల తహసిల్దారుగా బంకపల్లి సత్యం శనివారం విధుల్లో చేరి బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఇదివరకు గరివిడి తహశీల్దార్‌గా పనిచేసి ఎన్నికల విధుల్లో భాగంగా బదిలీ పై వేపాడ తహశీల్దార్‌గా విధుల్లో చేరారు. ఈ సందర్భంగా కలిసిన విలే కరులతో ఆయన మాట్లాడుతూ కార్యాలయ సిబ్బంది సమన్వయంతో ఎట్టి ప్రలోభాలకు లోనవ్వకుండా తమ విధులను సక్రమంగా నిర్వహిస్తానన్నారు.

పేద ప్రజలకు పూర్తి హక్కులతో వసతి సౌకర్యం



విశాలాంధ్ర - విజయనగరం రూరల్ : పేద ప్రజలకు పూర్తి హక్కులతో వసతి సౌకర్యం కల్పించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. శనివారం తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇల్లు హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వివిధ ప్రాంతాలలో నివసిస్తున్న 112 మంది లబ్ధి దారులకు హక్కు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఇల్లు నిర్మించుకుని నివాసముంటున్న పేద ప్రజలకు పూర్తి హక్కులతో కూడిన పత్రాలను అందివ్వడం ప్రభుత్వ సాహసోపేత నిర్ణయం అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలను కేటాయించిన విషయం తెలిసిందేనన్నారు. అయితే ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటూ పత్రాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు అండగా నిలవాలన్న ఉద్దేశంతో హక్కు పత్రాలు మంజూరయ్యే విధంగా కృషి చేశానన్నారు. దాని ఫలితంగానే ఈరోజు హక్కు పత్రాలను నివాసితులకు అందించామని అన్నారు. గాజులరేగ, అయ్యకోనేరు గట్టు, కేఎల్ పురం, రాజీవ్ నగర్ కాలనీ, శాంతినగర్ ప్రాంతాలలో లబ్ధిదారులకు హక్కు పత్రాలను అందించడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన అవకాశాన్ని ప్రజల అభ్యున్నతి కోసం సద్వినియోగ పరుస్తున్నామన్న విషయాన్ని గుర్తించాలన్నారు. గతంలో జొన్న గుడ్డి, ముచ్చువాని చెరువు ప్రాంతాలలో హక్కు పత్రాలను అందించామన్నారు. అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని అందుకు తగ్గట్టుగానే అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గతంలో హక్కు పత్రాలు లేని వారిని గత పాలకులు భయభ్రాంతులకు గురి చేసేవారన్నారు. అయితే తాము అధికారంలోకి వచ్చాక ఎక్కడా అవినీతికి తావు లేకుండా, పూర్తి పారదర్శకంగా నివాసితులకు హక్కు పత్రాలు మంజూరు చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పివీ రత్నం, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు కంటుభుక్త తవిటి రాజు, పొట్నూరు శ్రీనివాసరావు, కనకల నాగవల్లి, పట్టా ఆదిలక్ష్మి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఇంటింటి కుళాయిలు ఏర్పాటులో సహజ న్యాయ సూత్రాలను పాటించండి

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఎస్.కోట పట్టణంలోని పెదఖండేపల్లి రహదారిలో గల స్థానిక గొల్ల పాకలు ప్రాంతంలో కుడి వైపున కొంతవరకు గత నెల ఇరవై ఒకటవ తేదీన త్రాగు నీరు కోసం ఇళ్లకు కొళాయిలు వేసేందుకు గొట్టాలు ఏర్పాటు చేసారు. అలాగే ఈ నెల ఒకటవ తేదీన రహదారికి ఎడమవైపు కూడా కొంత వరకు గొట్టాలు ఏర్పాటు చేసారని.. ఇంకా పది ఇళ్ళకు త్రాగునీటి గొట్టాలు ఏర్పాటు చేయకుండా విడిచిపెట్టారు. దీనిపై సంబంధిత కాంట్రాక్టరును, సబ్ కాంట్రాక్టర్లను, సిబ్బందిని సంప్రదించినా పొంతన లేని సమాధానాలు ఎదురయ్యాయి. తమను విస్మరించారంటూ ఆందోళన చెందిన స్థానికులంతా కలసి సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంటుకు ఉమ్మడిగా వినతి పత్రాన్ని అందజేసారు. తమ ఇళ్ళకూ నీటి కొళాయిలను ఏర్పాటు చేయాలని బొబ్బిలి అప్పారావు, శాంతినికేతన్ పాఠశాల కరస్పాండెంట్ మెరపురెడ్డి చిన్నబాబు, తానవరపు అప్పలనాయుడు, జాగరపు కృష్ణ, రాధాస్వామి సత్సంగ్ ఇన్ ఛార్జి వంకధార నాగేశ్వరరావు, వి.యమ్.జి.యస్.శంకర్రావు, బొబ్బిలి రమేష్, అలబోయిన లక్ష్మి తదితరులు సహజ న్యాయ సూత్రాలను గౌరవిస్తారని ఆశిస్తున్నామంటూ వినతి పత్రం ద్వారా కోరినట్టు న్యాయవాది బొబ్బిలి రామకృష్ణ తెలియజేసారు.

ఇంజనీరింగ్ అసిస్టెంట్ అనిల్ స్పందన...

సోమవారం క్షేత్ర పర్యటనకు వస్తామని, అన్ని ఇళ్ళకు కొళాయిలు ఏర్పాటు చేస్తామని అన్నారు.

ఎన్నికల సిబ్బందికి ఇ.ఎస్.ఎమ్.ఎస్. యాప్‌పై శిక్షణ



విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : సాధారణ ఎన్నికలలో విధులు నిర్వహించే తనిఖీ బృందాల సిబ్బంది ఎన్నికల సంఘం రూపొందించిన ఎన్నికల జప్తు నిర్వహణ వ్యవస్థ (ఇ.ఎస్.ఎమ్.ఎస్.)యాప్ పై పూర్తి అవ గాహలగ కలిగి ఉండాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ తెలిపారు.సాదారణ ఎన్నికల శిక్షణా కార్యక్రమాలలో భాగంగా శనివారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో తనిఖీ బృందాలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల కమిషను ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో ఎప్పటికప్పుడు మార్పులు, సాంకేతికత అందుబాటులోనికి తీసువస్తుందని తెలిపారు. అందులో భాగంగా తనిఖీ బృందాలు విధులకు సంబంధించి ఎన్నికల సమయంలో జప్తుచేసిన డబ్బు,యితర వస్తువులకు సంబంధించి ఎన్నికల జప్తు నిర్వహణ వ్యవస్థ (ఇ.ఎస్.ఎమ్.ఎస్.) యాప్ రూపొం దించడం జరిగిందన్నారు. తనిఖీ బృందాలు వారు పట్టుకున్న డబ్బు,యితర వస్తువులను ఈ యాప్ లో తప్పని సరిగా నమోదు చేయాలని, కావున యాప్ వినియోగంపై పూర్తి అవగాహన కల్పించుకోవాలని తెలిపారు. బ్యాంకులు నుండి అధికార కార్యకలాపాల కొరకు లేదా యితర అవసరాలకొరకు అధిక మొత్తంలో డబ్బులు డ్రాచేస్తే ఆ డబ్బులకు సంబంధించి క్యూఆర్ కోడ్ యిస్తారని, దానిని ఈ యాప్ ద్వారా ధృవీకరణ చేసుకోవచ్చునని తెలిపారు. తనిఖీ బృందాలు ప్రజలు ఎంతవరకు డబ్బులు కలిగి ఉండవచ్చు, ఎంత మొత్తం సీజ్ చేయవచ్చు తదితర అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, సాధారణ ప్రజలకు యిబ్బందులు కలుగకుండా తమ అధికార పరిధికి లోబడి విధులు నిర్వహించాలని తెలిపారు. జప్తు అనంతరం తీసుకొనే చర్యలు ఈయాప్ నందు నమోదైన వివరాలు ఆధారంగానే ఉంటాయని కావున, సిబ్బంది ఎన్నికల సమయంలో పట్టుకొన్న ప్రతి కేసువివరాలను ఈయాప్ నందు నమోదు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి జాయింటు కలెక్టరు సి.విష్ణుచరణ్, ఇంచార్జి జిల్లా రెవిన్యూ అదికారి జి. కేశవనాయుడు, తనిఖీ బృందాల నోడల్ అధికారి మరియు సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఎం.డి. గయాజుద్దీన్, తనిఖీ బృందాల అధికారులు పాల్గొన్నారు.

42 డివిజన్‌లో మంచినీటి కుళాయిలు ప్రారంభం



విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : నగరంలోని 42 డివిజన్ కాళీఘాట్ కాలనీలో ఏర్పాటు చేసిన మంచినీటి కుళాయిలను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ప్రారంభించారు. ఆయన రాకను పురస్కరించుకుని స్థానిక మహిళలు బ్రహ్మరథం పట్టారు. ఎన్నో ఏళ్లనాటి కలను సాకారం చేస్తున్న వీరభద్ర స్వామికి ప్రత్యేకంగా అభినందించారు. హారతులు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ పిన్నింటి కళావతి, వైసిపి నాయకులు పిన్నింటి సూర్యనారాయణ, డివిజన్ పార్టీ అధ్యక్షుడు ఆరికతోట తిరుపతి రావు మాట్లాడుతూ తమ డివిజన్లో ఎన్నడూ లేనంత అభివృద్ధి కోలగట్ల వీరభద్ర స్వామి నేతృత్వంలో జరిగిందన్నారు. దీంతో ప్రజలందరూ తమ సంతోషాన్ని హర్షాన్ని వ్యక్తం చేస్తున్నా రన్నారు. రానున్న ఎన్నికలలో కోలగట్ల గెలుపునకు తమ వంతు సహకారం అందిస్తామని ప్రజలు తెలుపు తున్నారన్నారు. నగరం ఎటు చూసినా అభివృద్ధి చెందిందన్నారు. మరోసారి శాసన సభ్యులుగా కోలగట్లను గెలిపించినట్లయితే నగరం రూపురేఖలు మారిపోతాయనడంలో సందేహం లేదన్నారు. నగరంలో రోజు విడిచి రోజు తాగునీటిని పంపిణీ చేస్తూ ప్రజలకు నీటి కష్టాలని తొలగించారని అన్నారు. వాటర్ ట్యాంకుల నిర్మాణం, పార్కుల అభివృద్ధి, రహదారుల విస్తరణ, ప్రధాన జంక్షన్ల అభివృద్ధి, వీధి దీపాలు ఏర్పాట్లు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలతో నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో పదో తరగతి పరీక్షలు రాయనున్న 11వేల 198 మంది విద్యార్థులు



విశాలాంధ్ర - సీతానగరం : ఈనెల 18నుండి ప్రారంభం కానున్న పదోతరగతి పరీక్షలకు సంబంధించి రెగ్యులర్ గా 10వేల 534మందు, ప్రైవేట్ గా 664మంది కలిపి 11వేల 198మంది రాయనున్నారని జిల్లా విద్యా శాఖాధికారి పగడాలమ్మ తెలిపారు. శనివారం మండలం లోని జోగమ్మపేట కేజీబీవీ పాఠశాలలో ఆమె విలేకరులతో మాట్లాడారు. ఈనెల 18 నుండి 30వరకు పదోతరగతి పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ఉదయం 9.30 నుండి 12.45 వరకు జరుగు తాయని తెలిపారు. జిల్లాలో 66పరీక్షా కేంద్రాలను ఎస్ఎస్‌సి బోర్డు కేటాయించినట్లు తెలిపారు. ఇప్పటికే సిబ్బంది నియామకం చేసినట్లు చెప్పారు. దీంతోపాటు జిల్లాలో సార్వత్రిక పదోతరగతి పరీక్షలకు మూడు పరీక్షా కేంద్రాలను, సార్వత్రిక ఇంటర్ పరీక్షలకు మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పదోతరగతి ఓపెన్ పరీక్షలకు 767మంది, ఇంటర్ ఓపెన్ పరీక్షలకు 593మంది రాయనున్నారని తెలిపారు. ఓపెన్ పరీక్షలలు రెండోపాటు జరుగుతాయని తెలిపారు.ఆమెతోపాటు ఏఎంఓ శ్రీనివాస రావు, మండల విద్యాశాఖాధికారి సూరిదేముడు, కేజీబీవీ ప్రిన్సిపాల్ జొన్నాడ సంధ్యలు పాల్గొన్నారు.

రెండవ రోజు ఇంటర్ పరీక్ష ప్రశాంతం

విశాలాంధ్ర - బెలగాం : రెండవ రోజు ఇంటర్మీడియట్ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారి డి.మంజుల వీణ తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. 5,893 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 5,576 మంది హాజరు అయ్యారని, 317 మంది గైర్హాజరయ్యారని ఆమె అన్నారు. వృత్తి విద్యా కోర్సులు సంబంధించి 2,907 మంది రాయాల్సి ఉండగా 2,622 మంది హాజరయ్యారని, 285 మంది గైర్హాజరు అయ్యారని ఆమె వివరించారు. జిల్లాలో మొత్తం 32 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నామని ఆమె చెప్పారు.

క్రిసెస్ 2కె24 జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు



విశాలాంధ్ర - విజయనగరం రూరల్ : జెఎన్‌టియు గురజాడలో కంప్యూ టర్, సైన్స్ ఇంజ నీరింగ్ విభాగం ఆధ్వర్యంలో క్రిసెస్ 2కె24 అనే జాతీయ స్థాయి సాంకేతిక సదస్సును రెండు రోజులపాటు నిర్వహించామని కంప్యూటర్, సైన్స్ విభాగం అధిపతి డాక్టర్ అరుణకుమారి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల రిజిస్టర్ డాక్టర్ జయసుమ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటువంటి సదస్సుల ద్వారా విద్యార్థులలో నూతన సాంకేతిక అంశాలను అభివృద్ధి చేయడంలో దోహద పడుతుందన్నారు. నేటి మారుతున్న ప్రపంచంలో మార్పు చెందుతున్న ఆధునిక సాంకేతికతను అందుపుచ్చుకోవాలన్నారు. తెలుసు కున్న విద్యను ప్రయోగాత్మకంగా పరిశీలించి తమ విద్యతో దేశ అభివృద్ధిలో దోహదపడతారని ఆకాంక్షించారు ఈ కార్యక్రమానికి సమన్వయకర్తలగా ఎన్ వెంకటేష్, వై వి అమరదీప్, బి అఖిల్ సాయి, జి ధరణి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చెల్లంనాయుడువలసలో కాలువల్లో పూడికతీత

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని చెల్లంనాయుడుపేట గ్రామంలో కాలువల్లో పేరుకు పోయిన పూడికతీత పనులు శనివారం నిర్వ హించారు. అన్నివీధుల్లో కాలువలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వాకాడ పారినాయుడు, సెక్రటరీ పీటర్ పాల్ పాల్గొన్నారు.

జోగమ్మపేట పాఠశాలను సందర్శించిన ఐబి బృందం, ఎన్‌సిఈఆర్‌టి ప్రొఫెసర్

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని జోగమ్మపేట కేజీబీవీ బాలికల పాఠశాలను ఐబి బృందం (ఇంటర్నేషనల్ బాక్ లోరియట్ బృందం) శుక్ర వారం సందర్శించింది. ఎస్.సి.ఇ. ఆర్.టి ప్రొఫెసర్ కేశిరాజు శ్రీనివాస్ లైజన్ అధికారిగా ఉండగా యు.ఎస్. ఏ, యు.కె లకు చెందిన ఐబీ సభ్యులు మిస్టర్ ఆల్డో (సీనియర్ కరిక్యులమ్ డిజైనర్ మేనేజర్ ఐ.బి) మిస్టర్ మైఖేల్ (అసోషిమెట్ మేనేజర్ అసెస్మెంట్ ఆపరేషన్స్ ఐబి) లు సందర్శన చేశారు.ఒక రోజంతా పాఠశాలలో ఉండి అటు పిల్లలతో, ఇటు ఉపాధ్యాయ సిబ్బందితో మమేకమై అన్ని అంశాలను క్షుణ్ణంగా తెలుసుకుని, వారికి ఉండే సందేహాలు నివృత్తి చేసుకున్నారు. పాఠ శాలలోని బోధ నాభ్యసన విధానాన్ని పరిశీలించారు. ప్రతీ తరగతి గదికి వెళ్ళి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులు అభ్యసించే విధానాన్ని విద్యార్థులతోపాటు ప్రక్కనే కూర్చొని తెలుసుకొన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని,జగనన్న గోరు ముద్దను విద్యార్థులతోపాటు కలిసి తీసు కొన్నారు. మధ్యాహ్నభోజనం రుచికరంగా ఉందని కితాబునిచ్చారు. పాఠశాల పరిసరాలను శుభ్రతను చూసి బాగుందని

మెచ్చుకున్నారు .ఉపాధ్యా యులు మరియు పాఠశాల హెచ్ఎం తో బోధనా విధానాలు గూర్చి చర్చించారు. పాఠశాలలోని ల్యాబ్,లైబ్రరీ, రికార్డుల నిర్వహణ, లిప్ బోధన పద్ధతులు తదితర అంశాలపై పరిశీలించి అడిగి తెలుసు కున్నారు. ఎన్‌సిఈఆర్‌టి ప్రొఫెసర్ కేశిరాజు శ్రీనివాస్ అనువాద కర్తగా ఉండి ప్రతీ అంశాన్ని వివరించడం గమనార్హం. ఐబీ సభ్యులు చిన్న పిల్లల తరహాలో ప్రతీఅంశాన్ని తెలుసుకొని వెంట వెంటనే వారి ల్యాప్ టాప్ లో సమా చారాన్ని క్రోడీకరించారు.జోగమ్మపేట విచ్చేసిన జిల్లా విద్యా శాఖాధికారి గార పగడాలమ్మతో కొద్దిసేపు మాట్లాడి జిల్లాస్థాయిలో వివిధ పాఠశాలలో జరుగుతున్న బోధన పద్ధతులను తెలుసు కున్నారు. జిల్లాలో అన్ని యాజ మాన్యాలలో అమలు జరుగుతున్న విద్యాబోధన గూర్చి డిఈఓ ఐబీ సభ్యులకు వివరించారు.జిల్లాల్లోని పాఠశాలల నిర్వహణ, విద్యావిధానం తదితర అంశాల పట్ల ఐబీ సభ్యులు సంతృప్తి వ్యక్తంచేశారు.ఉత్తరాంధ్రలో ఏడు జిల్లాలోని పలు పాఠశాలలను ఐబీ సభ్యులు సందర్శన చేసినట్లు , మన్యం జిల్లాలో సీతా నగరం మండలంలోని జోగమ్మపేట, లచ్చయ్యపేటపాఠశాలలను సందర్శన చేసినట్లు తెలిపారు. 2025- 26 నుండి ఐబీ చదువులు 1వతరగతి నుండి ప్రారంభం చేయడం జరుగుతుందన్నారు అన్ని అంశాలను టీమ్ సభ్యులు చక్కగా వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఎంఓ శ్రీనివాసరావు, మండల విద్యాశాఖాధికారి సూరిదేముడు, కేజీబీవీ ప్రిన్సిపాల్ జొన్నాడ సంధ్య, సహాయ ప్రిన్సిపాల్ విజయ కుమారి, ఫిజిక్స్ టీచర్ శైలజ తదితర కేజీబీవీ అధ్యాపక, ఉపాధ్యాయసిబ్బంది, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ప్రక్కనే ఉన్న గిరిజన సంస్థ ప్రతిభ పాఠశాలను, సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలను కూడా ఐబీటీం సభ్యులు సందర్శన చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్లు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఎం.వి.జి.ఆర్ 26వ వార్షిక దినోత్సవం

విశాలాంధ్ర – డెంకాడ : డాక్టర్ పి.వి.జి రాజు శతాబ్ది సంవత్సరాన్ని పురస్కరించు కుని, ఎం.వి.జి.ఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఏ 26వ వార్షిక దినోత్సవాన్ని మార్చి 2న ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జె శివశంకర్ రెడ్డి, జాయింట్ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, విశాఖపట్నం ముఖ్య అతిథిగా, ఎల్ ఎస్ రావు, పయనీర్ అల్యూమినియం కంపెనీ డైరెక్టర్ గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఇద్దరు ప్రముఖులకు ఎన్.సి.సి యొక్క బాయ్ అండ్ గర్ల్స్ వింగ్ నుండి ప్రత్యేక గార్డ్ ఆఫ్ హానర్‌తో స్వాగతం పలికారు. తరువాత, వారు విద్యార్థుల స్టాల్స్‌ను సందర్శించి, అక్కడ విద్యార్థులు అభివృద్ధి చేసిన వివిధ అప్లికేషన్లు మరియు నమూనాలను చూసి మరియు విద్యార్థులతో సంభాషించి, ప్రదర్శించిన సృజనాత్మక పనులను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎం.వి.జి.ఆర్ ప్రిన్సిపాల్ డా. ఆర్.రమేష్ మాట్లాడుతూ, జాతీయ, అంతర్జాతీయంగా మారుతున్న విద్యావిధానంలో గల వివిధ విద్యాసంస్థల్లో ఎం.వి.జి.ఆర్ అనేక మార్పులు తీసుకొచ్చారని, విద్యార్థి ఉపాధ్యాయ సంబంధాలు మెరుగయ్యాయని, అభ్యాస ప్రక్రియ మరింత విద్యార్థి స్నేహపూర్వకంగా మారిందని, విద్యార్థుల సంపూర్ణ అభ్యాసం %ు% కెరీర్

అభివృద్ధి అనుభవాన్ని పొందుతా రని తెలిపారు. ఎం.వి.జి.ఆర్ సంస్థ 26 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణం కాబట్టి ఎం.వి.జి.ఆర్ లో ఉన్న సమగ్ర వ్యవస్థ కారణంగా భారతదేశంలో వేగంగా మారుతున్న విద్యావిధానానికి ఎంవీజీఆర్ త్వరగా అవలంబించిందని ఈ సమావేశంలో ప్రసంగించిన ప్రొఫెసర్ %ు% సీతారామ రాజు, డైరెక్టర్- ఎం.వి.జి.ఆర్ పేర్కొన్నారు. ఎం.వి.జి.ఆర్ పై విద్యార్థుల %ు% తల్లిదండ్రులకు ఉన్న నమ్మకం మరియు విశ్వాసం వల్లనే ఈ సంస్థను ప్రధాన సంఖ్య కంటే కెరీర్‌ని నిర్మించడానికి మరియు విజయానికి వేదికగా మార్చిందని ఆయన అన్నారు. గౌరవ అతిథి, ఎల్.ఎస్ రావు తన అనుభవాలను అందరి ముందు పంచుకోవడానికి ఇది ఒక గొప్ప అవకాశం అని సంతోషిస్తూ, నిజానికి తాను విజయనగరంలో పెరిగానని మరియు మహారాజా వారి కళాశాలలో చదువుకున్నానని

చెప్పడానికి గర్వ పడుతున్నానని తెలిపారు. రాజా సాహెబ్, డా. పి.వి.జి.రాజు వివిధ విద్యాసంస్థలను నిర్మించి, ఇప్పటి వరకు వారి కుటుంబసభ్యులచే నిర్వహించబడుతున్న దృక్పథం కారణంగా ఎల్.ఎస్. రావు విజయనగరాన్ని విద్యానగరంగా పిలిచారు. ఆరోగ్యం, సంపద, చదువు అన్నీ తల్లిదండ్రుల నుంచే వస్తాయని విద్యార్థులు ముందుగా తల్లిదండ్రులను జాగ్రత్తగా చూసుకోవాలని ఆయన కోరారు. స్టార్టప్‌లు మరియు ఐటి రంగంలో భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతున్నదని, కొత్త అవిష్కరణల కోసం ఆలోచించడానికి సమయాన్ని వెచ్చించడం ద్వారా వ్యవస్థాపకులుగా మారడానికి ప్రయత్నించండి మరియు ఉద్యోగుల కోసం మాత్రమే పరుగెత్తవద్దని ఆయన విద్యార్థులకు కోరారు. ముఖ్య అతిథి, శ్రీ శివ శంకర్ రెడ్డి తన 26 సంవత్సరాల వని అనుభవం తర్వాత కాలేజ్ ఫంక్షన్‌కి పిలవడం ఇదే మొదటిసారి కాబట్టి వార్షిక దినోత్సవానికి తనను ముఖ్య అతిథిగా పిలిచినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.వి.జి.ఆర్ వైస్ ప్రిన్సిపల్ డా. వై.ఎం.సీ శేఖర్, వివిధ డీన్‌లు, విభాగాధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సచివాలయాలు దేవాలయాలు వంటివి : మంత్రి బొత్స సత్యన్నారాయణ

విశాలాంధ్ర – గజపతినగరం : గంగచోళ్ల పేట లో ఆర్.బి.కె, వెల్నెస్ కేంద్రాలు ప్రారంభం ప్రజలకు ఏ సమస్య వచ్చినా పరిష్కారం అవుతాయనే నమ్మకం తో దేవాలయాలకు వెళతారని, గ్రామాల్లో అదే నమ్మకం తో సచివాలయాలకు వెళుతున్నారని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. ప్రతి గ్రామం లో కనీసం 30 మంది సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, అంగన్వాడీ, ఏఎన్ఎంలు సేవలందిస్తున్నారని, గతంలో కార్యాలయాల చుట్టూ తిరిగే వారని, ఇపుడు ఇంటికే వచ్చి సేవలందిస్తున్నారని అన్నారు. గజపతినగరం మండలం గంగచోళ్ల పేట లో ఆర్.బి.కె ను, వెల్నెస్ కేంద్రాన్ని, గంగచోళ్ల పేట-బుర్జువాడ గ్రామాల మధ్య చెంపావతి నది పై 4.30 కోట్ల రూపాయల ఖర్చు తో నిర్మించిన వంతెనను శనివారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభ లో మంత్రి బొత్స మాట్లాడుతూ దళారీలు లేకుండా నేరుగా లబ్ది దారుల ఖాతాల్లోనే నిధులు పడుతున్నాయని, దీనికి కారణం మన సచివాలయ వ్యవస్థ అంత పటిష్ఠంగా ఉండడమేనని అన్నారు. ఇంటింటికీ వెళ్లి వారి అవసరాలను, వారి కష్టాలను తెలుసుకునే సచివాలయ ఉద్యోగులు ఉన్నత చదువులు చదివి వారి ప్రతిభ తో వచ్చిన వారేనని తెలిపారు. సచివాలయం లో మీరిచ్చే వినతులు ఏమైనా ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి వెంటనే మంజూరై వస్తాయని అన్నారు. పింఛన్ కోసం గ్రామంలో 8 మంది దరఖాస్తులు చేసుకున్నారని, వారికి జూన్ నుండి పింఛన్ అందుతుందని తెలిపారు. ఏ ఒక్కరూ చేయి చాపి ఇంకొకరిని అడగ కూడదని భావించి, మీ అందరి ఆత్మ గౌరవం పెంచిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాత్రమేనని, వారికి మద్దత్తు నివ్వాలని గ్రామ స్తులను కోరారు. గతంలో మూడు సార్లు మంత్రిగా పనిచేసినా ఎన్నడూ ఇవ్వని సంతృప్తి ఈ ఐదేళ్లలో తనకు లభించిందని, ముఖ్యమంత్రి ఒక కొడుకులా, ఒక తండ్రిలా అందరికి సహాయ పడుతున్నారని వారికి అందరి ఆశీసులు అందించాలని కోరారు. సభాధ్యక్షత వహించిన శాసన సభ్యులు బొత్స అప్పల నరసయ్య మాట్లాడుతూ 5 ఏళ్లలో ఈ గ్రామానికి 14 కోట్ల రూపాయలను ఖర్చు చేయడం జరిగిందని, మండలం లోని అన్ని సచివాలయ భవనాలను పూర్తి చేయడం జరిగిందని, జేజేఎం క్రింద ఇంటింటికీ కుళాయిలు వేసే కార్యక్రమం లో ట్యాంక్ లు పూర్తి చేశామని తెలిపారు. బర్లవాడ గ్రామానికి వంతెన , నాడు నేడు క్రింద ఒక ప్రాథమిక, ఒక ఉన్నత పాఠశాలలు నిర్మించామన్నారు. ఎన్నో ఏళ్ల కళ గ్రాస్ ఫీల్డ్ హై వే ను తీసుకు వచ్చిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని, మనం ఎం కోరినా ఇచ్చే ముఖ్యమంత్రి ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.సి డా.సురేష్ బాబు, సహాయ కలెక్టర్ వెంకట త్రివినాగ్, బొబ్బిలి ఆర్.డి.ఓ కె.సాయిశ్రీ, తహసీల్దార్ రమేష్, ఎంపిడిఓ, జయంత్ ప్రసాద్, ఎంపీపీ పాల్గొన్నారు జ్ఞాన దీపిక, జెడ్పిటిసి గార తౌడు, సర్పంచ్ సంగయ్య, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

శ్రీసుందరమ్మ పేరంటాలును దర్శించుకున్న ఎమ్మెల్సీ దంపతులు

విశాలాంధ్ర – శృంగవరపుకోట : ఎస్.కోట మండలంలోని కాపుసోంపురం (దొర్లపాలెం) గ్రామంలో శనివారం జరిగిన శ్రీసుందరమ్మ పేరంటాలు వారి తీర్థ మహోత్సవంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, సుధా రాజు దంపతులు పాల్గొని పేరంటాలును దర్శించుకున్నారు. సంప్రదాయం ప్రకారం సుందరమ్మకు పసుపు, కుంకుమ సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట ఎం.పి.పి సండి సోమేశ్వరరావు, మాజీ ఎం.పి.పి ఒంటి అప్పారావు, నాయకులు సుంకరి బుల్లి, గంగరాజు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సీనియర్ అసిస్టెంట్ సూర్యారావు సేవలు మరువలేనివి

విశాలాంధ్ర – విజయనగరం : సీనియర్ అసిస్టెంట్‌గా ఇ.సూర్యారావు అందించిన సేవలు మరువలేనివని డిఐపిఆర్ఓ డి.రమేష్ అభినందించారు. ఆయన సుమారు 44 ఏళ్లపాటు సమాచార పౌర సంబంధాల శాఖలో సుదీర్ఘంగా సేవలందించారని చెప్పారు. విధినిర్వహణ పట్ల సూర్యారావు చూపించిన అంకితభావం ఇతరులకు ఆదర్శనీయమని పేర్కొన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా పౌర సంబంధాల శాఖలో సీనియర్ అసిస్టెంట్‌గా సేవలందించి, ఫిబ్రవరి నెలాఖరున ఉద్యోగ విరమణ చేసిన సూర్యారావును శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏడి రమేష్ మాట్లాడుతూ, సూర్యారావు చేసిన సేవలను కొనియాడారు. సన్మాన గ్రహీత సూర్యారావు మాట్లాడుతూ శాఖలో తన ఉద్యోగ జీవిత అనుభవాలను వివరించారు. తాను 44 ఏళ్లపాటు పార్ట్‌టైమ్, కండింజెంటు, అటెండరు, టైపిస్టు, సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేశానని, తనకు విధి నిర్వహణలో సహకరించిన అధికారులకు, సహోద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. డిఐఓ ఎస్‌వి రమణ, ఏఇ (శ్రీలక్ష్మి), పిఆర్ఓ మజ్జి వాసుదేవరావు, ఎవిఎస్ సత్యనారాయణ, రికార్డు అసిస్టెంట్ విజయలక్ష్మి మాట్లాడుతూ, సూర్యారావు అందించిన సేవలను కొనియాడారు. అతనితో తమకున్న అనుబంధాన్ని వివరించారు. కార్యక్రమంలో శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర – మెరకముడిదాం : మండలంలో గర్భాం శ్రీ రవితేజ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నిర్వహిస్తున్న డీఎస్సీ ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవలసిందిగా పాఠశాల నిర్వాహకులు మరడాన సత్య రావు, టి.వి.వి.ఎల్. నరసింహం, పల్లెడ రమేష్,విజినిగిరి శంకర్రావు తెలిపారు. అదే విధంగా ఈనెల మూడో తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు రాష్ట్ర బోధనా పద్ధతుల నిపుణులు అప్పారావు గారిచే టై మెథడ్స్ పై కోచింగ్ నిర్వహణ జరగనున్నట్లు వారు తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలో ఉన్న నిరుద్యోగ ఉపాధ్యాయులు అందరూ సద్వినియోగం చేసుకోవలసిందిగా నిర్వాహకులు కోరారు.

జనసేనలో 50 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర – భోగాపురం : మండలం లోని చిన రావాడ పంచా యతీకి చెందిన 50 కుటుంబాలు జనసేన తీర్థం పుచ్చుకున్నాయి. జనసేన, టిడిపి నెల్లిమర్ల ఉమ్మడి అభ్యర్థి లోకం మాధవి ఆధ్వర్యంలో శనివారం జనసేనలో చేరారు. చినరావాడకి చెందిన ప్రాంతవాసులు మాట్లాడుతూ తమకు గత 20 ఏళ్ల నుండి కనీసం రోడ్డు సదుపాయం లేదని వాపోయారు. అందరు మాకు మాటలు చెప్పి ఓట్లు వేయించుకొని తరువాత పట్టించుకోవడం లేదన్నారు. విజ్ఞానవంతురాలు అయిన లోకం మాధవి సేవ, పేదల మీద ఆవిడకి ఉన్న ప్రేమ, తమ ప్రాంతానికి మంచి చేస్తారని నమ్మకంతో జనసేన పార్టీలో కలిసినట్లు తెలియజేశారు.

ప్రతి పేదవాడి సొంత ఇంటి కలను సాకారం చేయడమే సీఎం జగన్ లక్ష్యం : ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర – బొబ్బిలి : పేదల సొంతింటి కల సాకారం చేసే విధంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అడుగులు వేస్తున్నారని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పల నాయుడు అన్నారు. తాసిల్దార్ కార్యాలయంలో శనివారం తాసిల్దార్ కార్యాలయం ప్రాంగణంలో తాసిల్దార్ త్రినాధ రావు నాయుడు అధ్యక్షతన మండల పరిధిలో వివిధ గ్రామాలకు చెందిన 654 మంది లబ్దిదారులకు జగనన్న ఇంటి స్థల హక్కు పత్రం లబ్దిదారులకు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శంబంగి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల హామీలు ఇచ్చిన శత శాతం హామీలు అమలు చేశారని ఈ నెల 6న చేయూత పథకం లబ్దిదారులకు నిధులు మంజూరు చేస్తే శత శాతం అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు.నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా బొబ్బిలి మండలంలో గల వివిధ గ్రామాలకు చెందిన 654 మంది లబ్దిదారులకు మంజూరైన ఇళ్ళ పట్టాలను స్థానిక ప్రజా ప్రతినిధులు,అధికారులు సమక్షంలో ఎమ్మెల్యే శంబంగి చేతుల మీదుగా శనివారం పంపిణీ చేశారు. రాష్ట్రంలో ఎక్కడ ఏలుబడిలో వివక్షత,అవినీతికి తావు లేకుండా అర్హులైన ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి దక్కుతుందని పేర్కొన్నారు. అక్క చెల్లెమ్మలు అవతారాలు అంతా సీఎం జగన్ కి అండగా నిలిచి సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ ఆయను ఆశీర్వదించి సీఎంగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.స్థానిక సబ్ ట్రెజరీ అధికారి లక్ష్మణ సత్యనారాయణ పైన ఎమ్మెల్యే శంబంగి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగనన్న ఇంటి స్థల హక్కు పత్రాలు పంపిణీ ప్రభుత్వ కార్యక్రమానికి సబ్ ట్రెజరీ ప్రాంగణంలో కార్యక్రమం ఏర్పాటుకు తాసిల్దార్ త్రినాధరావు నాయుడు కు అనుమతి ఇవ్వకపోవడంతో స్థానిక తాసిల్దార్ ఎమ్మెల్యే శంబంగి దృష్టికి తీసుకురావడంతో సబ్ కార్యక్రమం ముందుకు సబ్ ట్రెజరీ అధికారి లో లక్ష్మణ సత్యనారాయన ను పిలిపించి సబ్ ట్రెజరీ ప్రాంగణం మీ సొంత జాగీరా ...? ప్రభుత్వ కార్యక్రమానికి ఎందుకు పెట్టద్దన్నారని మీ పద్దతి మార్చుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉప తాసిల్దార్ చిన్నారావ్, వీఆర్వోలు పూడి శేఖర్, నాగరత్నం పాల్గొన్నారు.

సంతలో మౌళిక సదుపాయాలు కల్పించాలి

విశాలాంధ్ర – పూసపాటి రేగ : అల్లాడపాలెం శుక్రవారం జరిగే వారం సంతలో జంతువులు, పశువులు కు మౌళిక సదుపాయాలు కల్పనకు సంత యాజమాన్యం చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ గో. సంరక్షణ సమైక్య రాష్ట్ర అధ్యక్షులు లోగిశ రామ కృష్ణ అన్నారు. శనివారం మధ్యాహ్నం సంతలో జరిగిన మండల సంతల మోనటరింగ్ కమిటీ సమావేశానికి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంతలో జీవో నెం-23 మరియు రాష్ట్ర హై కోర్టు ఆదేశాలను అనుసరించి అన్ని రకాల మౌళిక సదుపాయాలు మంచినీటి కుండీలు, నీడను ఇచ్చే షెడ్లలు, సిసి కెమెరాలు, వాహనాలకు పశువులు ఎక్కించే వాలు దిమ్మెలు. (ర్యాంప్లు)అన్ని ఏర్పాటు చేయాల్సిఉన్నా. అన్ని రకాల సదుపాయాలు ఉన్నాయని సంతృప్తి చెందిన తరువాత సంబంధిత అధికారులు అనుమతి పత్రం ఇవ్వాలన్నారు. సంతకు వచ్చే జంతువులు, పశువులును హింసకు గురికాకుండా, కసాయి వారికి పశువులను అమ్ముకుండా కరపత్రాలు ద్వారా ప్రచారం చెయ్యాలని, జీవహింస కలిగిన వాహనాలను మాత్రమే సంతలోనికి అనుమతించాలని లేని వాహనాలు పై కేసులు నమోదు చెయ్యాలని పోలీసులను కోరారు. శాంతము ఒక దూరం దగ్గర సంతకు సంబంధించిన బోర్డు ఏర్పాటు చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ పివిపి. మాధురి, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ పి. సురేష్, కుమిలి పశు వైద్యులు, డా"వి సుధీర్ కుమార్, పియంసి కార్యదర్శి,ఆర్ సతీష్ , మండల వైస్ యం పి పి అల్లాడ సత్యనారాయణ,విజినగర్ జంతు జంతుసంక్షేమ కమిటీ సభ్యులు కెవిఆర్ సత్యనారాయణ, పోట్ల రాజకుమారి, ఉప్పాడ పైడి తల్లి, ఎద్దు మనోహర్, నడివేనా సత్యవతి, పవన్ కుమార్, అల్లాడపాలెం రెవిన్యూ అధికారి బర్రి లక్ష్మణ్, అల్లాడపాలెం పంచాయతీ కార్యదర్శి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురికి సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

విశాలాంధ్ర – వేపాడ : మండలంలోని చామలపల్లి, గుడివాడ, వీలుపర్తి, గ్రామాలకు చెందిన ముగ్గురు వ్యక్తులకు సీఎం సహాయ నిధి నుండి వచ్చిన చెక్కులను శృంగవరపుకోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాస రావు క్యాంపు కార్యాలయంలో గల తన క్యాంప్ ఆఫీసులో లబ్దిదారుల కుటుంబ సభ్యులకు శనివారం ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ మేరకు చామలపల్లి గ్రామంలో జల్లు కాలిపోయి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న మిగడ లక్ష్మి కాంతంకి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.1లక్ష రూపాయల చెక్కును, అలాగే గుడివాడ గ్రామంలో రక్తహీనత సమస్యతో బాధపడుతున్న బూసరి వెంకటరావు కుటుంబసభ్యులకి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.1లక్ష 20 వేలు చెక్కును, వీలుపర్తి గ్రామంలో వెన్నెముక విరిగి నడవలేని పరిస్థితిలో ఉన్న చుక్క బంగారు నాయుడు భార్యకి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.1లక్ష రూపాయల చెక్కును ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముమ్ములూరు జగ్గుబాబు, చామలపల్లి గుడివాడ,వీలుపర్తి గ్రామాలకు చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోలా సతీష్,బూసరి సింహాచలం నాయుడు, గోడెడ సత్యం నాయుడు, కన్వీనర్ రావాడ వెంకటరావు, ఆకుల నరసింహులు, పచ్చికూర అప్పలనాయుడు, గోగడ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో కార్యక్రమం ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర – వెలగాం : 5.సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బగాది జగన్నాధరావు తెలిపారు. శనివారం డిఎంహెచ్ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్యక్రమ వివరాలు తెలియజేశారు. పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయుటకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయడం జరిగిందన్నారు. మార్చి 3వ తేదీ ఆదివారం నాడు నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో జిల్లాలో 98,991 మందికి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమం నిర్వహణకు గాను జిల్లాలో మొత్తం 42 మొబైల్ టీంలు, 19 ట్రాన్సిట్ టీంలు, 980 బూత్ లు ఏర్పాటు చేశామన్నారు. ఐదు సంవత్సరాల లోపు వయస్సు గల 98,991 పిల్లలకు పోలియో చుక్కలు వేయుటకు అన్ని చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి ఆరోగ్య కేంద్రానికి సరిపడా వేక్సిన్, ప్రచార సామగ్రి, ఇతర సామగ్రి పంపిణీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమం పర్యవేక్షకు అవసరమైన సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. ఇటుక బట్టీలలో పనిచేసేవారు, మత్యకారులు నివసించే ప్రాంతాలను గుర్తించి వారికి వాక్సినేషన్ వేయుటకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఐదు సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లల తల్లితండ్రులు సమీపంలో ఉన్న పల్స్ పోలియో కేంద్రంకు వెళ్ళి వేక్సిన్ వినియోగించుకోవాలని ఆయన అన్నారు. ఈసందర్భంగా పల్స్ పోలియో కార్యక్రమం పోస్టరును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజ్ అధికారి డా. ఎం. నారాయణ, జిల్లా మలేరియా అధికారి డా. టి. జగన్మోహన్ రావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల ఫిర్యాదుల నమోదు వ్యవస్థలు ఏర్పాటు చేయాలి : జిల్లా కలెక్టర్ ఆదేశాలు

విశాలాంధ్ర – విజయనగరం : జిల్లాలో వచ్చే సాధారణ, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వివిధ రాజకీయ పార్టీలు, ప్రజల నుంచి ఎన్నికలకు సంబంధించి వివిధ మార్గాల్లో ఫిర్యాదులను స్వీకరించే నిమిత్తం అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎస్.నాగలక్ష్మి ఆయా నోడల్ అధికారులను ఆదేశించారు. ఫోను ద్వారా ఫిర్యాదులను అందించేందుకు కొన్ని ఫోన్ నెంబర్లను ప్రత్యేకంగా ఎన్నికల ఫిర్యాదుల కోసం ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రసార మాధ్యమాలు, సామాజిక మాధ్యమాలు, సి-విజిల్ యాప్, 1950 ద్వారా వచ్చే ఫిర్యాదులను నమోదుచేసే సంబంధిత ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, జిల్లా ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటిపై వెనువెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన కంప్లయింట్ మేనేజ్‌మెంట్ వ్యవస్థ ఏర్పాటుపై శనివారం జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఫిర్యాదుల స్వీకరణ, నమోదుకు సంబంధించిన అన్ని విభాగాలు ఒకే కంట్రోల్‌రూంలో పుంటూ విధులు నిర్వహించేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవిన్యూ అధికారి ఎస్.డి. అనితను ఆదేశించారు. ఈ విభాగాల్లో పనిచేసేందుకు అవసరమైన సిబ్బందిని, టి.వి.ట్రీలస్టు, కంప్యూటర్లు సమకూర్చడంపై ప్రతిపాదనలు రూపొందించాలని చెప్పారు. ఈ విభాగంలో పనిచేసే సిబ్బందికి తగిన శిక్షణ కూడా ఇవ్వాలని ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి ఆ సమాచారాన్ని ఉన్నతాధికారులకు తెలిపేలా నివేదికలు రూపొందించి పంపించే ఏర్పాట్లు చేయాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులన్నీ నమోదుచేసే అధికారిగా ముఖ్య ప్రణాళిక అధికారి వ్యవహరిస్తారని చెప్పారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎస్.డి.అనిత, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ పి.బాలాజీ, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్, ఎన్.ఐ.సి. అధికారి బాలు, డి.పి.ఆర్.ఓ. డి.రమేష్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ప్రభాకరరావు, డి.టి. సూర్య, సమాచార శాఖ డి.ఇ. ఎస్.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల అభ్యున్నతే నా ఎజెండా : డిప్యూటీ సీఎం రాజన్న దొర

విశాలాంధ్ర – పాచిపెంట : పేద ప్రజల అభ్యున్నతే నా ఎజెండా అని, కొండ కోనల్లో అభివృద్ధి వెలుగులు చూడాలనే నా ఆకాంక్ష అని డిప్యూటీ సీఎం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొర అన్నారు. మండలంలోని శనివారం రాయి గుడ్డి వలస నుంచి భీమన్న దొర వలస వరకు 80 లక్షల రూపాయలతో బిటి రోడ్డు, మాతుమూరు బీటీ రోడ్డు నుండి కొండ తాడూరు కోటి రూపాయలతో బిటి రోడ్డు, అలాగే బొబ్బిలి వలసకు 60 లక్షలతో బిటి రోడ్డు, పి కోనవలస గురుకుల బాలుర పాఠశాలలో కోటి యాభై లక్షలతో డైనింగ్ హాల్ నిర్మాణాలకు శంకుస్థాపన చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలోనే గిరిశిఖర గ్రామాల్లో అభివృద్ధి వెలుగులు విరాజిల్లుతున్నాయన్నారు. 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు గిరిజన ప్రాంతాల అభివృద్ధి గురించి పట్టించుకోలేదని గిరిజనులను నిలువునా మోసం చేశారన్నారు. నిజమైన తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ కు జరిగిన వెన్నుపోటుతోనే మొదలయిందని, ఇప్పుడు ఉన్నది చంద్రబాబు దుష్పరిచేట్ తెలుగుదేశం అన్నారు. ఎన్నికల సమీపిస్తున్న వేళ మరలా మాయ మాటలు చెప్పుకుంటూ తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామ గ్రామాల్లో సమావేశాలు పెడుతూ తిరుగుతూ ప్రజలను మభ్యపెట్టి మోసం చేయాలని ప్రయత్నిస్తున్నారని, వారి మాయ మాటలకు ఎవరూ మోసపోవద్దని హితవు పలికారు. తెలుగుదేశం పార్టీ నాయకులు గుట్ట దొంగలు అని అన్నారు. సాలూరు నియోజకవర్గానికి సంబంధించి అధికార పార్టీలో ఆరు సంవత్సరాలు ఎమ్మెల్యేగా పనిచేసిన సంధ్యారాణి కనీసం ఒక్కటి అంటే ఒక్కటి గిరిజన గ్రామానికి ఒక్క రహదారి కూడా చేసిన దాఖలాలు లేవన్నారు. కేవలం గిరిజన ఓట్లు తప్ప గిరిజన ప్రాంతాల అభివృద్ధి వారికి పట్టదన్నారు. మంచి చేస్తున్న ముఖ్యమంత్రికి ప్రజలంతా తోడుగా నిలిచి రానున్న ఎన్నికల్లో వైయస్సార్సీపికి అత్యధిక మెజార్టీని కట్టబెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బద్నాన ప్రమీల, మండలాల పార్టీ అధ్యక్షులు గొట్టాపు ముత్యాల నాయుడు, ఉపాధ్యక్షులు పాచిపెంట వీరనాయుడు, వైస్ ఎంపీపీలు మీసాల నారాయణ, కురిపల్లి రవీంద్రనాథ్, స్థానిక సర్పంచులు చింత సీతయ్య, పెద్దింటి గంగమ్మ, దమ్మి సింహాచలం, ఇజ్జాడ అప్పల నాయుడు, మజ్జి సింహాచలం, ఎంపీటీసీలు కాదల అన్నపూర్ణ, కొల్లి లక్ష్మి, దండి ఎమ్పీటీసీకొండల రాజు, దోనేరు లచ్చయ్య, మాదల సత్యవతి, నాయకులు గండిపల్లి రాము, మాజీ వైస్ ఎంపిపి తద్దేకాయల గౌరీశ్వర రావు, పార్టీ నాయకులు కార్యకర్తలు, ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధితోనే ప్రగతి సాధ్యం : ప్రదీప్ నాయుడు, సిరిసహస్ర (సిరమ్మ)

విశాలాంధ్ర – పూసపాటిరేగ : నెల్లిమర్ల అసెంబ్లీ నియోజక వర్గం లోని గోవిందపురం, రావాడ పూసపాటిరేగ, అలుగోలు గ్రామాల్లోని జెడ్.పి.హెచ్.స్కూల్స్ పదవ తరగతి విద్యార్థులకు ప్రదీప్ నాయుడు, సిరిసహస్ర పరీక్ష ప్రాయుకు అవసరమైన కిట్స్ ను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రదీప్ నాయుడు, సిరిసహస్ర మాట్లాడుతూ పేదలకు మధ్య తరగతి ప్రజలకు నాణ్యమైన విద్యను అందించే దిశగా జగనన్న ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు . నాడు - నేడు కార్య క్రమం ద్వారా పాఠ శాలలను అందంగా తీర్చి దిద్ది , ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశ పెట్టి విద్యా ర్థులకు కావలసిన మధ్యాహ్నభోజనం , ఉచిత పుస్తకాలు , యూనిఫార్మ్ అందజేయడం ద్వారా ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందని వారు కొనియాడారు. ప్రభుత్వం కల్పిస్తున్న అమ్మఒడి, విద్యాదీవెన , గోరుముద్ద మొదలగు సదుపాయాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని తమ ప్రగతికి , దేశ ప్రగతికి తోడ్పడాలని వారు కోరారు . విద్యాభి వృద్ది తోనే ఆయా ప్రాంతాల ప్రగతి ముడిపడి ఉంటుందన్నారు. దీనికోసమే జగన్న ప్రభుత్వం ప్రతి సంవత్సరం వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందన్నారు . అందువలనే విద్యార్థులు క్రమ శిక్షణతో చదువుకుని మంచి ఫలితాలను సాధించాలన్నారు . నెల్లిమర్ల అసెంబ్లీ నియోజకవర్గం లోని పలు గ్రామాలలో జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి చదువుతోన్న విద్యార్థులను వారు ఆత్మీయంగా కలుసుకున్నారు. రానున్న పబ్లిక్ పరీక్షలకు శ్రద్ధగా చదువుకోవాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుతూ విద్యార్థుల పరీక్షకు రాసేందుకు కావాల్సిన సామాగ్రి పంపిణీ చేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖాధికారులు, ఉపాధ్యాయ బృందం, ప్రజా ప్రతినిధులు, విద్యార్థుల తల్లి దండ్రులు, తదితరులు ప్రభుత్వ పాఠశాలల ప్రగతి కోసం చేస్తున్న కృషికి వారు అభినందనలు తెలియజేశారు.

రోటరీ ఆధ్వర్యంలో పోలియో అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర – బొబ్బిలి : పోలియో రహిత సమాజం కోసం 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు సమీప పోలియో కేంద్రాలకు వెళ్లి ఇప్పించాలని రోటరీ అధ్యక్షులు జె సి రాజు ఆధ్వర్యంలో పోలియో ర్యాలీ నిర్వహించారు.కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సహకారంతో...డాక్టర్ సంతోష్ డాక్టర్ రెడ్డి రవికుమార్, రోటరీ కార్యదర్శి శ్రీ హరి, కోశాధికారి శ్రీనివాసన్ నారాయణ రామ కృష్ణ, కృష్ణ మోహన్ వైద్య ఆరోగ్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు. అవగాహనతో పోలియో నిర్మూలన సాధ్యం మున్సిపల్ కమీషనర్ రామ లక్ష్మి అవగాహనతో పోలియో చుక్కలు తోనే పూర్తి స్థాయిలో నివారణ చేయవచ్చునని మున్సిపల్ కమీషనర్ లాలం రామలక్ష్మి పిలుపునిచ్చారు . రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజలకు పోలియో పై అవగాహన కల్పిస్తూ ప్రచారం చేసేందుకు ప్రచార రిక్షాను ఏర్పాటు చేశారు. మున్సిపల్ కమీషనర్ రామ లక్ష్మి ప్రారంభించి అన్ని వార్డుల్లో అవగాహన కల్పిస్తూ ప్రచారం చేయాలసిందిగా కోరారు. వీరితో పాటు రోటరీ క్లబ్ అధ్యక్షులు జె సి రాజు కార్యదర్శి శ్రీ హరి, కోశాధికారి శ్రీనివాసన్ ఉన్నారు.

శ్రీ చైతన్యలో బ్లాక్ అండ్ వైట్ డే వేడుకలు

విశాలాంధ్ర – విజయనగరం టౌన్ : రంగుల మేలావింపు పిల్లలకు తెలియజేయాలని ఊరోజు చైతన్య పాఠశాలలో బ్లాక్ అండ్ వైట్ "అనే వేడుక జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. శ్రీధర్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని యూకేజీ పిల్లలకు బ్లాక్ అండ్ వైట్ ప్రోగ్రాం ద్వారా పిల్లలకు తెలియజేయాలని క్లాస్ రూమును చక్కగా బ్లాక్ అండ్ వైట్ గా అలంకరించారు. ఈ కార్యక్రమం ప్రీ ప్రైమరీ టీచర్లచే కార్యక్రమం నిర్వహించబడింది ఈ కార్యక్రమంలో ప్రైమ్ ఇంచార్జ్, ప్రైమరీ ఇంచార్జ్ పాల్గొన్నారు.

అనాధలకు వస్త్రాలు వితరణ

విశాలాంధ్ర – రేగిడి : రేగిడి ఆమదాలవలస మండలం వావిలవలస గ్రామంలో ఉన్న రాహుల్ సొరబ్ నిత్య అన్నదాన సత్రం అనాథ సభ్యులు కోసం 30 వేల రూపాయల విలువ కలిగిన వస్త్రములు తిరుమల కాలేజ్ చైర్మన్ తిరుమల రావు సత్రం నిర్వాహకులు, సామాజిక కార్యకర్త పాలూరు సిద్ధార్థ కు అందజేశారు. దీంతో సత్రం అనాధ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసిన మహానుభావుడు జగనన్న

విశాలాంధ్ర – శృంగవరపుకోట : రాష్ట్రంలో ఇప్పు లేని 32 లక్షల మంది నిరుపేదలకు స్థలాలు మంజూరు చేసి ఊళ్లకు ఊళ్ళు నిర్మిస్తున్న మహానుభావుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. ఎస్.కోటలోని క్యాంపు కార్యాలయంలో వేపాడ మండలం, బొద్దాం గ్రామానికి చెందిన 22 కుటుంబాల మహిళలకు 2వ విడత మంజూరైన జగనన్న ఇండ్లపట్టాలను శృంగ వరపుకోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా 32లక్షల మంది పేదలకు భూములు కొనుగోలు చేసి మరి స్థలాలు మంజూరు చేసిన ఘనత జగనన్నదే అన్నారు. ప్రతి ఒక్కరూ గత 2014-2019 టీడీపీ దగా, నయవంచన, అవినీతి జన్మభూమి కమిటీల పాలనకు, 2019-2024 మధ్య అవినీతి లేని వైసీపీ ఐదేళ్ల పాలనను భేరీజు వేసుకుని చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొద్దాం సచివాలయం కన్వీనర్ జనురెడ్డి హరిబాబు, మాజీ ఎంపీటీసీ జానురెడ్డి జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

కేపిఎం ఉన్నత పాఠశాలను సందర్శించిన ఎంఈఓ

విశాలాంధ్ర – వెలగాం : కెపిఎం ఉన్నత పాఠశాలను పార్వతీపురం మండల విద్యాశాఖాధికారి-1 సామల సింహాచలం శనివారం సందర్శించారు. ముందుగా ఇటీవల నిర్వహించిన ఎఫ్ 4 పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులతో ఎంఈఓ సెల్ఫీ ఫోటోలు తీసుకున్నారు. పదో తరగతి విద్యార్థులతో ప్రాక్టీస్ చేస్తున్న పరీక్ష పత్రాలను పరిశీలించి, చేతి రాత బాగుండాలని సూచించారు.